# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 36, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 25 - ఏప్రిల్ - 2025


## ప్రపంచ మానసిక ఆరోగ్య సూచీలో హైదరాబాద్ ప్లేస్ దారుణం!




- సేపియన్ ల్యాబ్స్ 'మెంటల్ స్టేట్ ఆఫ్ ది వరల్డ్' నివేదిక వెల్లడి
- మానసిక ఆరోగ్యంలో ప్రపంచ, దేశ సగటు కన్నా హైదరాబాద్ స్కోర్ తక్కువ.
- యువత (18-24 ఏళ్లు) మానసికంగా తీవ్రంగా ప్రభావితం
- సామాజిక బంధాల క్షీణత, స్మార్ట్‌ఫోన్ వినియోగం, ఆహారపు అలవాట్లు, పర్యావరణ కారకాలు ప్రధాన కారణాలు
- నగర జనాభాలో 32% మంది మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడి.

హైదరాబాద్ : హైదరాబాద్ నగర యువత మానసిక ఆరోగ్యం ఆందోళనకర స్థాయిలో క్షీణిస్తున్నట్లు అంతర్జాతీయ సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.

## భారత్ వెనక్కి తగ్గబోతోంది.. డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన..!



న్యూఢిల్లీ : భారత్-అమెరికా మధ్య దశాబ్దాలుగా ఎన్నో అంశాల్లో సహకారం కొనసాగుతోంది. అయితే తాజాగా రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న దూకుడు నిర్ణయాల నేపథ్యంలో ఇరు దేశాల బంధంపై ప్రభావం పడుతోంది. ముఖ్యంగా వలసలు, సుంకాల పెంపు వంటి చర్యలతో భారత్ కు ట్రంప్ చికాకు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎదురవుతున్న వ్యతిరేకత నేపథ్యంలో అనూహ్యంగా ట్రంప్ తన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ను కుటుంబంతో సహా భారత్ కు పంపారు. తద్వారా భారత్ నుంచి తమకేం కావాలో చెప్పేశారు. ఈ నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య సుంకాల విషయంలో నెలకున్న వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే చర్యలు ఊపందుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా అమెరికా వస్తువుల దిగుమతుల విషయంలో సుంకాల్ని మరింతగా తగ్గించుకునేందుకు మిగతా.. 2లో

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో స్లీపర్ సెల్స్..
### తెలంగాణ బీజేపీ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీలో స్లీపర్ సెల్స్ ఉన్నారని ఎన్ఐఏ, ఐబీ సంస్థలు గతంలో హెచ్చరించాయని పాతబస్తీలో అక్రమంగా ఉంటున్న వారిని తరిమికొట్టాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. వీసా గడువులు తీరినా ఇంకా అనేక మంది అక్రమ వలసదారులు, బంగ్లాదేశీయులు, పాకిస్తానీలు, టూరిస్టులు ఓల్డ్ సిటీలో అక్రమంగా ఉంటున్నారని మీడియాలో కథనాలు వచ్చాయని ఇలాంటి వారిపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ విషయంలో పోలీసులకు స్వేచ్ఛనివ్వాలన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు తెలంగాణ ప్రభుత్వం సంతాపం



హైదరాబాద్ : : మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు.. కశ్మీర్‌లోని పహ ల్గామ్ ప్రాం తంలో ఉగ్ర వాదులు తుపాకులతో విరు చుకుపడగా.. 26 మంది పర్యాటకులు మృతి చెందారు. కాగా ఈ ఘటనతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన సమయంలో జపాన్ పర్యటనలో ఉన్న మిగతా.. 2లో

## తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్..
## రెండు రోజులు బయటికి రావద్దు!



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో రోజు రోజుకు ఎండలు మండుతున్నాయి. తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కు వగా నమోదయ్యే అవకాశం ఉందని వాతా వరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని మిగతా.. 2లో


## కశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకులు..హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు



హైదరాబాద్ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఈ నెల 22న ఉగ్ర వాదులు.. పర్యాటకులపై కాల్పులు జరపగా 26 మంది మృతి చెందారు. ఈ దాడి అనంతరం జమ్మూ, కశ్మీర్ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. దీంతో అక్కడకు పర్యటనకు మిగతా.. 2లో

# ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

- జమ్ముకశ్మీర్ లో పహల్గామ్ లో ఉగ్రదాడి
- బీహార్ లో ఓ సభకు హాజరైన ప్రధాని మోదీ
- హిందీలో ప్రసంగం ప్రారంభం
- ఉగ్ర శక్తులకు వార్నింగ్ ఇచ్చే క్రమంలో ఇంగ్లీషులో ప్రసంగించిన వైనం
- అంతర్జాతీయ సమాజానికి అర్థమవ్వాలన్న ఉద్దేశంతోనే ఇంగ్లీషులో స్పీచ్
- పహల్గామ్‌లో ఉగ్రవాదుల పాశవిక దాడిపై నేరుగా స్పందించిన మోదీ
- బిహార్‌లో జరిగిన ఓ ప్రజా కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని





న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన పాశవిక ఉగ్రదాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు.

ప్రపంచవ్యాప్తంగా తన వార్నింగ్ అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో హెచ్చరికలు పంపారు. "బీహార్ నేల నుండి, నేను ప్రపంచానికి చెబుతున్నాను, భారతదేశం ప్రతి ఉగ్రవాదిని మరియు వారి వెనుక ఉన్నవారిని గుర్తించి మరీ శిక్షిస్తాం." అని ఆయన అన్నారు. ఈ దాడి పాకిస్తాన్ ప్రమేయంతో జరిగిందని భారత్ విశ్వసిస్తోంది. " మేము ఈ ఉగ్రవాదుల్ని ప్రపంచం చివర వరకు వెంబడిస్తాము

ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న శక్తులకు ఊహకు కూడా అందని రీతిలో కఠిన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బిహార్‌లో జరిగిన మిగతా.. 2లో

## దేశ ఐక్యత, సమగ్రత కోసం
# కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది

- ఈ సమావేశంలో ఉగ్రవాదుల దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు
- ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులుకు బాధితుల కుటుంబాలకు సంతాపం
- ఈ సమావేశం కోసం రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని ఢిల్లీకి వచ్చారు



న్యూఢిల్లీ : కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాద దాడిపై ఈ రోజు ఢిల్లీలో CWC అత్యవసర సమావేశంలో ఏర్పాటు చేశారు. ఉదయం 10. 30 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కాగా.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహించగా.. రాహుల్ గాంధీ , సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, జైరామ్ రమేష్, కుమారి సెల్జా, రమేష్ చెన్నితల వంటి సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశం కోసం రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని ఢిల్లీకి వచ్చారు. కాగా ఈ సమావేశంలో ఉగ్రవాదుల దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన మిగతా.. 2లో




## ప్రజలు అంగీకరిస్తేనే.. అదనపు భూసేకరణ

- రైతులు ఆందోళన చెందవద్దు
- శంషాబాద్?ఎయిర్?పోర్టు కట్టపోతే పదిశాతం విమానాలు దిగేవి కాదు..
- వందేళ్లను దృష్టిలో పెట్టుకున అమరావతి నిర్మాణం - మంత్రి నారాయణ

అమరావతి : : అమరావతి రాజధాని ప్రజలు అంకీకరిస్తేనే భూసేకరణ చేస్తామని, లేకపోతే ల్యాండ్ పూలింగ్ పై ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రి పొంగూరి నారాయణ అన్నారు. మిగతా.. 2లో

## ప్రజా సేవల్లో హ్యూమానిటీ..
# పాలనలో ఏఐ

- పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికత
- రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్
- వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్
- టెక్నాలజీతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యం అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. సచివాలయంలో రెండు రోజులపాటు జరగనున్న ఏఐ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ.. పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని స్పష్టం చేశారు.. టెక్నాలజీ వినియోగంతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ చేయవచ్చు అని.. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తాం.. త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు..పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చు అని పేర్కొన్నారు..

అమరావతి : : పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో మిగతా.. 2లో

## పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలి..



అమరావతి : : పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవానికి హాజరయ్యారు పవన్.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.. మిగతా.. 2లో




## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా: దువ్వాడ శ్రీనివాస్

- క్రమశిక్షణ పరమైన కారణాలతో దువ్వాడపై సస్పెన్షన్ వేటు
- ఇటీవలే సస్పెండ్ చేసిన వైసీపీ హైకమాండ్
- పార్టీ కోసం చాలా కష్టపడి పనిచేశానన్న దువ్వాడ
- రాజకీయ క్రీడలో బలైపోయానేమో అనిపిస్తోందని వెల్లడి

అమరావతి : ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను క్రమ శిక్షణ పరమైన కారణాలతో వైసీపీ నుంచి సస్పెండ్ చేయడం తెలిసిందే. తన సస్పెన్షన్ పై దువ్వాడ శ్రీనివాస్ ఓ వీడియోలో స్పందించారు.

## "కూలీ' అనే పదం వాడొద్దు'.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ఏపీలో అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ (గురువారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. మంగళగిరిలో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పంచాయతీరాజ్ శాఖను చాలా ఇష్టంగా ఎంచుకున్నానని చెప్పారు. పల్లెల్లో ఉండడం అంటే తనకు ఇష్టమని తెలిపారు. పల్లె నిధులు వాటికే ఉపయోగించాలని చెప్పారు. అధికారుల కృషితో గ్రామాల్లో మిగతా.. 2లో

## మరో ఎన్నికల హామీ అమలు - వారి ఖాతాల్లో నిధుల జమ..!!




అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసు కుంది. ఎన్నికల సమ యంలో ఇచ్చిన కీలక హామీ అమలు ము హూర్తం ఖరారు చేసింది. ఈ మేరకు లబ్దిదారుల ఖాతాల్లో నిధుల జమ కాను న్నాయి. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తుండగా ఇతర పథకాల అమలుకు కసరత్తు కొనసాగుతోంది. అందులో భాగంగా మరో పథకం అమలు పైన చంద్రబాబు నిర్ణయం ప్రకటించారు.

ఎన్నికల హామీ అమలు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకార భరోసా నిధులు పెంచి విడుదల చేసేలా మిగతా.. 2లో

# ''కూలీ' అనే పదం వాడొద్దు'.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

వేగవంతమైన అభివృద్ధి సాగుతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బిల్లులు రాక పోయిన పనులు చేసిన గుత్తేదారులకు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఉపాధి హామీ పథకంలో 75 లక్షల మందికి పైగా శ్రామికులు నిధులు ఇచ్చామని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో 'కూలీ' అనే పదానికి బదులుగా గ్రామీణ వికాస శ్రామికుడు అనే పదాన్ని వాడాలని ఆయన సూచించారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ గత వైసీపీ ప్రభుత్వ పాలన పై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వం వల్ల గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గతంలో చాలా తండాలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని తెలిపారు. అభివృద్ధి చేయాలని నిర్ణయించా.. ఈ క్రమంలో చిన్న పైరవీలు చేసినా చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య సూచీలో హైదరాబాద్ ప్లేస్ దారుణం!

మొదటి పేజి తరువాయి

'మెంటల్ స్టేట్ ఆఫ్ ది వరల్డ్' పేరుతో విడుదల చేసిన ఈ నివేదిక, ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్య సూచీల్లో హైదరాబాద్ నగరం వెనుకబడినట్లు స్పష్టం చేసింది. ముఖ్యంగా యువతరం తీవ్రమైన మానసిక ఒత్తిడి, గందరగోళాన్ని ఎదుర్కొంటున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. సేపియన్ ల్యాబ్స్ ప్రపంచవ్యాప్తంగా 75 వేల మంది (18-55 ఏళ్లు, ఆపైబడిన వారు) నుంచి వివరాలు సేకరించి మానసిక ఆరోగ్య సూచీ స్కేల్ ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది. ఈ స్కేల్ ప్రకారం, ప్రపంచ సగటు స్కోర్ 63 కాగా, హైదరాబాద్ నగరం కేవలం 58.3 స్కోర్‌తో సరిపెట్టుకుంది. దేశంలోని మెట్రో నగరాల్లో పోల్చినా హైదరాబాద్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఢిల్లీ 54.4 స్కోర్‌తో హైదరాబాద్ తర్వాత స్థానంలో నిలిచింది. మానసిక ఆరోగ్యాన్ని 'తీవ్ర ఇబ్బంది' నుంచి 'వృద్ధి చెందడం' వరకు వివిధ కేటగిరీలుగా %వీనా% స్కేల్ విభజిస్తుంది. హైదరాబాద్ నగరం సగటున 'ఎండ్యూరింగ్' , 'మేనేజింగ్' కేటగిరీల మధ్య ఉందని నివేదిక తెలిపింది. "నగర జనాభాలో దాదాపు 32 శాతం మంది 'బాధపడుతున్న' లేదా 'కష్టపడుతున్న' కేటగిరీలలో ఉన్నారు. ఇది వారిలో భావోద్వేగ నియంత్రణ లోపించడం, సంబంధాలు బలహీనపడటం, మానసిక పనితీరు తగ్గడం వంటి లక్షణాలను సూచిస్తోంది" అని సేపియన్ ల్యాబ్స్ డైరెక్టర్ శైలేందర్ స్వామినాథన్ వివరించారు.

యువతే ఎక్కువగా ప్రభావితం

ఈ నివేదికలో అత్యంత ఆందోళన కలిగించే అంశం యువత మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉండటం. 55 ఏళ్లు పైబడిన వారు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 102.4 స్కోర్ సాధించగా, 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న యువత మాత్రం సగటున బేస్‌లైన్ కన్నా కేవలం 27 పాయింట్లు అధికంగా సాధించి 'ఎండ్యూరింగ్' కేటగిరీలో నిలిచారు. "దాదాపు సగం మంది యువకులు ఏదో ఒక రకమైన మానసిక బాధను, మనసును బలహీనపరిచే భావాలను అనుభవిస్తున్నారని మా డేటా స్పష్టం చేస్తోంది" అని సేపియన్ ల్యాబ్స్ ప్రధాన శాస్త్రవేత్త తారా త్యాగరాజన్ తెలిపారు.

కారణాలు అనేకం

హైదరాబాద్ వంటి నగరాల్లో యువత మానసిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయని నివేదిక విశ్లేషించింది. సామాజిక బంధాల విచ్ఛిన్నం: కుటుంబ వ్యవస్థ, స్నేహ బంధాలు బలహీనపడటం, పెరుగుతున్న వ్యక్తివాదం, పిల్లలతో గడిపే సమయం తగ్గడం వంటివి ఒంటరితనాన్ని పెంచుతున్నాయని నివేదిక పేర్కొంది. ఒకరితో ఒకరు సమస్యలను పంచుకునే అవకాశాలు తగ్గడం మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్: చిన్నతనం నుంచే స్మార్ట్‌ఫోన్ వాడకం పెరగడం విషాదం, నిరాశ, దూకుడు స్వభావం, ఆత్మహత్యా ఆలోచనలు వంటి వాటికి ఆస్కారం కల్పిస్తోందని నివేదిక హెచ్చరించింది. ఇది నిద్రలేమి, సైబర్ బెదిరింపులు, హానికరమైన కంటెంట్‌కు గురయ్యే ప్రమాదాన్ని పెంచుతోంది. పర్యావరణ ప్రభావం: ఆహారం, నీటిలో కలుస్తున్న పురుగుమందులు, భారీ లోహాలు, మైక్రోప్లాస్టిక్‌లు మెదడు అభివృద్ధిపై, ముఖ్యంగా పిల్లలు, యుక్తవయస్కులలో, ప్రత్యక్ష ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక నిర్ధారించింది. ఆహారపు అలవాట్లు: అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు తినేవారిలో మానసిక క్షోభ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తేలింది. "గత 15 ఏళ్లలో %ఖాఖీ% వినియోగం గణనీయంగా పెరిగింది. కొన్ని సందర్భాల్లో మానసిక అనారోగ్యానికి ఇది 30% వరకు కారణమవుతోందని మా డేటా సూచిస్తోంది" అని నివేదిక వివరించింది.

# భారత్ వెనక్కి తగ్గబోతోంది.. డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన..!

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోడీ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత్ తన సుంకాల్ని మరింత తగ్గించుకునేందుకు అంగీకరించినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తనకు సమాచారం అందిందన్నారు. భారతదేశం సుంకాలను తగ్గిస్తుందని తనకు అర్థమైందని ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో మీడియాకు తెలిపారు. అయితే, నిర్దిష్ట ఉత్పత్తులు, సమయం లేదా నిర్ధారణకు సంబంధించిన మరిన్ని వివరాలు అందాల్సి ఉందన్నారు. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల నేపథ్యంలో ఇది జరిగిందని ట్రంప్ తెలిపారు. అమెరికాకు విదేశాల్లో ఉన్న 15 వాణిజ్య ఒప్పంద భాగస్వాముల్లో భారత్, చైనా కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాణిజ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి, చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి వాషింగ్టన్‌లో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్, అమెరికా అధికారులు అధికారిక చర్చలను ప్రారంభించనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో సుంకాల విషయంలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం చెప్పిన వివరాల ప్రకారం ఈ ఒప్పందం రెండు దేశాల ఉద్యోగులు, రైతులు, వ్యాపారవేత్తలు, మహిళలకు అవకాశాలను కల్పిస్తుంది. అలాగే విదేశీ మార్కెట్లలో అమెరికా ఉత్పత్తులను మరింతగా పొందేందుకు వీలు కల్పిస్తుంది. దీని వల్ల అమెరికా వాణిజ్య లోటు కూడా భారీగా తగ్గే అవకాశమున్నట్లు సమాచారం.

# ప్రజలు అంగీకరిస్తేనే.. అదనపు భూసేకరణ

మొదటి పేజి తరువాయి

వచ్చే నెల 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. సభ ఏర్పాటు చేసే వేదికను మంత్రి నారాయణ, అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్నామని మంత్రి నారాయణ చెప్పారు. హైదరాబాద్‌లో గతంలో ఒక ఎయిర్‌పోర్ట్ ఉండేదని అయినా శంషాబాద్ విమానాశ్రయాన్ని నిర్మించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఇప్పుడు రెండో ఎయిర్‌పోర్ట్ లేకపోతే పదిశాతం విమానాలు కూడా దిగేవి కావన్నారు. రానున్న 100 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతి రాజధాని పనులు పునః ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు. మోదీ రాకకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని పర్యటన సందర్భంగా ప్రజలు వచ్చేందుకు 8 రోడ్లను పోలీస్ అధికారులు గుర్తించారని.. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ అన్నారు. ప్రధాని సభ కోసం వచ్చే వారు వాహనాలు పార్కింగ్ చేయడానికి మొత్తం 11 ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ప్రధాని కేవలం గంటన్నర మాత్రమే అమరావతి పర్యటన కోసం సమయం ఇచ్చారని తెలిపారు. ప్రధాని మోదీ భద్రత దృష్ట్యా పటిష్ట చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా: దువ్వాడ శ్రీనివాస్

మొదటి పేజి తరువాయి



ఈ నెల 22న వైసీపీ తనను సస్పెండ్ చేసిందని, ఆ మేరకు విడుదల చేసిన ప్రకటనపై తన అభిప్రాయం తెలియ జేస్తున్నానని వెల్లడించారు. "వైసీపీ గురించి మాట్లాడుకునే ముందు జగన్ గారి గురించి మాట్లాడుకోవాలి. నాకు ఈ స్థాయిని, హోదాను ఇచ్చింది జగనే... అందుకు గాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్టీ కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను... పార్టీకి గొంతుకలా మారాను... నాడు ప్రతిపక్షాల మీద గట్టిగా విరుచుకుపడ్డాను. ఎంతో కష్టపడి పనిచేసిన నన్ను... అకారణంగా, వ్యక్తిగత కారణాలు అనే కారణంతో సస్పెండ్ చేశారని తెలిసింది. నా హృదయంలో జగన్ మోహన్ రెడ్డి గారు ఎప్పటికీ నిలిచి ఉంటారు. అయితే, రాజకీయ క్రీడలో నేను బలయ్యానేమో అనిపిస్తోంది. పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ, ప్రజాసేవనే పరమావధిగా భావించిన నేను ఎప్పుడూ పార్టీకి ద్రోహం చేయలేదు, అవినీతి చేయలేదు, లంచాలు తీసుకోలేదు, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు, భూకబ్జాలు చేయలేదు... పార్టీ కోసమే అహర్నిశలు పనిచేశాను. తాజాగా జరిగిన పరిణామాన్ని స్వీకరిస్తున్నాను. సస్పెన్షన్ అంటే తాత్కాలిక విరామం అని అర్థం. ఈ తాత్కాలిక విరామాన్ని ప్రకటించినప్పుడు నాకొకటి గుర్తొస్తోంది. గురజాడ అప్పారావు గారు ఓ మాట చెప్పారు... విజయం కోసం విసుగును వీడి విరామమెరుగక పనిచేయండోయ్ అన్నారు... నేను కూడా ఆ విధంగానే విరామం లేకుండా పనిచేస్తాను... కష్టపడి పనిచేస్తాను... స్వతంత్రుడిగా, తటస్థుడిగా, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం, నా గ్రామాల కోసం, నాపై ఆధారపడి ఉన్న కార్యకర్తల కోసం, అభిమానుల కోసం నిరంతరం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాను... ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామగ్రామాల్లో ఇంటింటికీ ఈ దువ్వాడ శ్రీనివాస్ మళ్లీ వస్తాడు... అన్నింటికీ కాలమే తీర్పు చెబుతుంది. నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన టెక్కలి నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మర్చిపోను. నా ఊపిరి ఉన్నంత వరకు వారి సేవలోనే నిమగ్నమై ఉంటాను. నా సేవలు ఎక్కడ అవసరమైతే అక్కడ నేను ప్రత్యక్షంగా ఉపయోగపడతాను. ఇప్పటివరకు అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ కు నా హృదయపూర్వక నమస్కారాలు" అంటూ దువ్వాడ శ్రీనివాస్ తన వీడియోలో పేర్కొన్నారు.

# ప్రజా సేవల్లో హ్యూమానిటీ.. పాలనలో ఏఐ

మొదటి పేజి తరువాయి



రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని... ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని, రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఏపీ టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు. మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేధాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారని, పాలనలో తీరు మారాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరుకాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, వాధ్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యూజీడీటీ డీన్ కమల్ దాస్ హాజరయ్యారు.

# ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

ఓ బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని మోదీ పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై తొలిసారిగా నేరుగా స్పందించి, కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడిని కేవలం కొందరు వ్యక్తులపై జరిగిన దాడిగా కాకుండా, యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుక కుట్ర పన్నిన వారికి వారి ఊహకు కూడా అందని శిక్ష పడుతుంది. శిక్ష పడి తీరుతుంది. ఉగ్రవాదుల మిగిలిన మూలాలను కూడా మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది," అని ఆయన ఉద్ఘాటించారు. అమాయక ప్రజలను అతి కిరాతకంగా చంపిన ముష్కరులు ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని శిక్షించి తీరుతామని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్ప శక్తి ఉగ్రవాదుల వెన్ను విరుస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి భారతీయుడిలో ఈ దాడి పట్ల తీవ్ర బాధ, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశం దృఢ సంకల్పంతో ఉందని, ఉగ్రవాద చర్యల ద్వారా దేశ ఐక్యతా స్ఫూర్తిని దెబ్బతీయలేరని ఆయన అన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ, భారత్‌కు అండగా నిలిచిన అంతర్జాతీయ సమాజానికి, వివిధ దేశాల నాయకులకు ప్రధానమంత్రి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెనకడుగు వేయదని, న్యాయం జరిగేలా చూస్తామని ప్రపంచానికి సందేశం ఇచ్చారు. "భారతదేశం ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి, వెంటాడి శిక్షిస్తుంది," అని బిహార్ వేదికగా ప్రధాని స్పష్టం చేశారు. అంతకుముందు, బిహార్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, దేశ వేగవంతమైన అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని ప్రధాని నొక్కి చెప్పారు. 'వికసిత భారత్' లక్ష్య సాధనకు 'వికసిత బిహార్' నిర్మాణం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్, దాని ఉగ్రవాదులకు ప్రధాని నరేంద్రమోడీ మాస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం బీహార్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రపంచానికి తెలిసేలా సందేశం ఇచ్చారు. సభలో ఆయన హిందీలో మాట్లాడుతూ, ఒక్కసారిగా ఇంగ్లీష్‌కి మారిపోయారు. ప్రపంచవ్యాప్తంగా తన వార్నింగ్ అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో హెచ్చరికలు పంపారు. "బీహార్ నేల నుండి, నేను ప్రపంచానికి చెబుతున్నాను, భారతదేశం ప్రతి ఉగ్రవాదిని మరియు వారి వెనుక ఉన్నవారిని గుర్తించి మరీ శిక్షిస్తాం." అని ఆయన అన్నారు. ఈ దాడి పాకిస్తాన్ ప్రమేయంతో జరిగిందని భారత్ విశ్వసిస్తోంది. " మేము ఈ ఉగ్రవాదుల్ని ప్రపంచం చివర వరకు వెంబడిస్తాము. భారతదేశ స్ఫూర్తిని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేరు. మొత్తం దేశం దృఢంగా ఉంది. మానవత్వాన్ని విశ్వసించే ప్రతీ ఒక్కరూ మాతో ఉన్నారు" అని ప్రధాని అన్నారు. "చాలా స్పష్టంగా చెప్పాలంటే, ఈ ఉగ్రవాదులు, దాడికి కుట్ర పన్నని వారు ఊహించలేని విధంగా శిక్షస్తాము" అని ప్రధాని వార్నింగ్ ఇచ్చారు. అయితే, హిందీలో మాట్లాడుతున్న ప్రధాని, ఈ వార్నింగ్ ఇచ్చే సమయంలో ఇంగ్లీష్‌లో ప్రసంగించారు. ప్రపంచానికి అర్థం అయ్యేలా తాము ఏం చేయబోతున్నామనేది వారికి తెలిసేందుకే, ప్రధాని నేరుగా ఇంగ్లీష్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. అమెరికా, రష్యా అధినేతలు ప్రధాని మోడీని ఫోన్ చేసి సంతాపం వ్యక్తం చేశారు. సౌదీ అరేబియా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా, ఇటలీ, ఇజ్రాయిల్ అన్ని దేశాలు పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించాయి. ఈ సమయంలో భారత్ వెంటే తాము ఉంటామని చెప్పాయి. ఇప్పటికే, పాకిస్తాన్ టార్గెట్‌గా భారత్ దౌత్యపరంగా దాడులు మొదలుపెట్టింది. "సింధు జలాల ఒప్పందం" రద్దుతో పాటు, బోర్డర్‌ని క్లో జ్ చేసింది. పాక్ రాయబార కార్యాలయంలో సిబ్బంది సంఖ్యని తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలి..

మొదటి పేజి తరువాయి

పహల్గామ్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం ప్రకటించి సభను ప్రారంభించిన పవన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలు భారతదేశానికి పట్టుకొమ్మలు.. గ్రామాలే స్వయంప్రతిపత్తి కల వ్యవస్థలుగా ఏర్పడాలి.. పల్లెల అభివృద్ధి చాలా కీలకం.. కక్ష సాధించం ఎవరిమీదా.. పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు.. సీఎం చంద్రబాబు నాయకత్వ మీద నమ్మకంతో డబ్బులు ఇవ్వకపోయినా పనులు చేసిన కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.. ఫైనాన్షియల్ ప్లానింగ్ లో కొంత కొరత ఉంది.. అందువల్లే నిధుల విడుదల ఆలస్యం అయింది అన్నారు. ఇక, పంచాయితీరాజ్ లో గతంలో బదిలీలు నుంచీ ప్రతీదానికీ డబ్బులు%ొ% నేను పని చేసేవాళ్ళని, సమర్థతని, ఇంటెగ్రిటీ ఉన్న అధికారులను వెతికి పట్టుకోమని చెప్పాను అన్నారు పవన్ కల్యాణ్.. గత ఐదేళ్ళలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం లాంటి సందర్భం చూడలేదు.. ఏ పార్టీ గ్రామంలో ఉన్నా గ్రామం గ్రామమే.. పార్టీలకు అతీతంగా పంచాయితీకి గౌరవం ఇచ్చాం.. పంచాయితీలను నిర్లక్ష్యం కాకుండా చూశాం.. ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ సోషల్ ఆడిట్ చేశాం అన్నారు.. ఉపాధి కూలీ అనే పదం మార్చి నరేగా శ్రామికులు లేదా గ్రామ వికాస శ్రామికులు అనే పదం వాడాలని సూచించారు. కూలీ అని బ్రిటీషర్స్ తెచ్చిన తక్కువ చేసి చూసే పదం.. కూలీ అనద్దు.. శ్రామికుడు అనండి.. గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేశాం.. 1005 కోట్లతో 601 ప్రాంతాలకు 1069 కిలోమీట్ల రోడ్లను అడవితల్లి బాటగా ఆమోదించాం.. రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ ర్యాంకింగ్స్ లో 24 ర్యాంకు నుంచీ 2వ స్థానానికి మన రాష్ట్రాన్ని తీసుకొచ్చాం అని వెల్లడించారు.. కలప మొక్కల పెంపకం చేయాలనే ప్రణాళిక చేశాం.. కలపను దిగుమతి చేసుకునేవిధానం మార్చి ఆదాయ వనరుగా, వాతావరణ పరిస్థితులు సరిగా ఉండేలా కలపను పెంచాలని చూస్తున్నాం అన్నారు పవన్ కల్యాణ్.. కలప పెంపకం ద్వారా 20 వేల కోట్ల రూపాయల ఖర్చు తగ్గుతుందన్న ఆయన.. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా మార్చడం కోసం పని చేస్తున్నాం.. రైల్వేకోడూరు ప్రాంతంలో ఒక గ్రామానికి అసలు రెవెన్యూ భూమి లేదు అని గుర్తించాం.. పంచాయితీల భూములు, ఆస్తులపై ఆడిట్ జరగాలి.. ఈ విషయంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడులు వచ్చినా నేను చూసుకుంటాను అన్నారు.. కాశ్మీర్ లో అయినా ఎక్కడ ఏం జరిగినా గ్రామాలు కూడా పట్టించుకోవాలి.. గ్రామాలు జాతీయ సమగ్రతకు పట్టుకొమ్మలు కావాలి.. 13326 పంపచాయితీలలో జాతీయ సమగ్రతా ప్రాంగణం.. జాతీయ సమగ్రతా స్థూపం ఉండాలని స్పష్టం చేశారు.. ఇక, కాశ్మీర్ లో మరణించిన వారి అంత్యక్రియలకు వెళ్తున్నాను.. కావలి, విశాఖకు వెళ్లనున్నట్టు వెల్లడించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## మరో ఎన్నికల హామీ అమలు - వారి ఖాతాల్లో నిధుల జమ..!!

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి మత్స్యకార భరోసాను సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని స్వయంగా సీఎం అందజేయనున్నారు. రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. బుడగట్లపాలెం వెళ్లనున్న సీఎం మత్స్యకారులకు భృతిని అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించనున్నారు.

26న ఖాతాల్లో జమ

మత్స్యకారులతో ప్రజావేదిక నిర్వహణతో పాటు పార్టీ నేతలతోనూ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. ఇందుకు 2 నెలల సమయం పడుతుంది. తద్వారా ఇవి మత్స్యకారుల ఉపాధికి దారి చూపుతాయి. ఈ కారణంతోనే ఏటా చేపల నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో మర, ఇంజిన్ బోట్లు వేటకు దూరంగా ఉండాలి. కర్ర తెప్పలకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. మత్స్యకారలు నిబంధనలు అతిక్రమించకుండా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 15 ఏళ్ల కిందటి వరకు బియ్యం ఇచ్చేవారు. ఆ తర్వాత నగదు అందిస్తూ వస్తున్నారు. అందులో భాగంగాఅర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా కింద రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు అమలు చేస్తోంది.

## దేశ ఐక్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది

మొదటి పేజి తరువాయి

పర్యాటకులుకు బాధితుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. సమావేశం ప్రారంభంలో మౌనం పాటించి..మృతులకు నివాళులు అర్పించారు. అలాగే ఉగ్రదాడి నుంచి పర్యాటకులను కాపాడే ప్రయత్నం చేసి ప్రాణాలు కోల్పోయిన స్థానిక పోనీవాలా, గైడ్‌లు, అలాగే దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత నౌకాదళ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్, ఎయిర్ ఫోర్స్ కార్పొరల్ తాగే హైల్యాంగ్‌లకు ప్రత్యేకంగా నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్లు..

ఉగ్రవాదుల దాడి గురించి చర్చించడానికి, తదుపరి చర్యలను రూపొందించడానికి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. కాగా ఇప్పటికే కేంద్ర ఈ రోజు సాయంత్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పహల్గామ్‌లో మూడంచెల భద్రత ఉన్నప్పటికీ దాడి జరగడం భద్రతా లోపాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ లోపాలపై సమగ్ర విచారణ జరపాలని CWC డిమాండ్ చేసింది. ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి "హాట్ సమ్మర్" హెచ్చరికలు వచ్చినప్పటికీ, వాటిని పట్టించుకోకపోవడం దాడికి కారణమని CWC ఆరోపించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఈ దాడిని పాకిస్తాన్ స్పాన్సర్ చేసిన చర్యగా చెప్పింది.. దాడిలో హిందువులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత్‌లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే కుట్రగా భావించింది. ఈ దాడికి వ్యతిరేకంగా.. ఉగ్రవాద నిర్మూలన లో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే స్పష్టం చేశారు.

## కశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకులు..హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

వెళ్లిన వారు అక్కడే చిక్కుకున్నారు. ముఖ్యంగా మంచు విపరీతంగా కురు స్తుండటంతో.. కొద్ది రోజుల క్రితం క్లౌడ్ బరస్ట్ కారణంగా ప్రధాన మార్గాలు కొట్టుకుపోవడంతో పర్యటకులు అక్కడే చిక్కుకుని పోయారు. అయితే తాజా పరిస్థితులతో వేలాది మంది టూరిస్టులు తమ పర్యటనలు రద్దు చేసుకొని అక్కడినుంచి వెళ్లిపోయేందుకు సిద్ధం అయ్యారు. అయితే రవాణా వ్యవస్థ అందుబాటులోకి రాకపోవడంతో.. వారంతా బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్లదీస్తున్నారు. కశ్మీర్‌లో చిక్కుకున్న వారిలో తెలంగాణ ప్రజలు కూడా ఉండ టంతో అప్రమత్తమైన ప్రభుత్వం.. హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేసింది. వారిని స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు చేపడుతున్నామని ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందుకోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులు, కేంద్ర ఏజెన్సీలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. అలగే.. జమ్ము కశ్మీర్‌లో ప్రయాణించిన పర్యాటకుల వివరాలు వెంటనే అందించాలని అన్ని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లకు మంత్రి జూపల్లి ఆదేశాలు జారీ చేశారు. అలాగే కశ్మీర్ పర్యటనకు వెళ్లిన వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకి కాల్ చేసి సహాయం తీసుకొవాలని మంత్రి కోరారు. ప్రభుత్వం ఏర్పాటు హెల్ప్ లైన్ నంబర్లు - 9440816071, 9010659333, 040 - 23450368

## తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్.. రెండు రోజులు బయటికి రావద్దు!

మొదటి పేజి తరువాయి

7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ఏడు జిల్లాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రెడ్ అలర్ట్ ఇచ్చిన ఏడు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఇక ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉదయం 10 నుంచి 4 గంటల వరకు ప్రజలు బయటకు రాకుంటే మంచిదని సూచించింది. అత్యవసరం ఉంటేనే ప్రజలు మధ్యాహ్నం బయటకు రావాలంది. రైతులు, కూలీలకు వడదెబ్బ ప్రభావం ఉండే ఛాన్స్ ఉందని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేసింది. అలాగే శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో స్లీపర్ సెల్స్.. తెలంగాణ బీజేపీ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఎంఐఎం పార్టీ గతంలో బీఆర్ఎస్ తో ప్రస్తుతం కాంగ్రెస్ తో స్నేహం చేస్తంది. దీంతో అక్రమ వలసదారుల విషయంలో పోలీసులు నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు కనబడుతోందన్నారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఎంఐఎంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల రాజకీయ మైత్రి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేలా ఉండొద్దని అన్నారు. పహెల్గాం ఉగ్రదాడి ఘటన దేశాన్ని కుదిపేసిందని, పర్యాటకులను ఎంచుకుని మరీ కాల్పులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. ఈ దాడి విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా కొన్ని కఠిన నిర్ణయాలు ప్రకటించిందని అయితే మరింత కఠవుగా వ్యవహరించాలని దేశప్రజలు కోరుతున్నారన్నారు. ఉగ్రవాదాన్ని ప్రేరేపించిన సంస్థలు, వ్యక్తులు, పొరుగున ఉన్న దేశాలు తప్పకుండా మూల్యం చెల్లించేలే చేయాలని దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు.

ఏం సాధించారని బీఆర్ఎస్ ఉత్సవాలు?:

బీఆర్ఎస్ పార్టీ ఏం సాధించిందని రజతోత్సవ వేడుకలు జరుపుకోవాలనుకుంటోందని ప్రభాకర్ ప్రశ్నించారు. నాడు అధికారంలో నేడు ప్రతిపక్షంలో అన్ని రకాలుగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఉత్సవాలు జరుపుకునే అవకాశం, అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ లో యువరాజు, యువరాణి మాత్రమే ఉన్నట్లుగా గత పదేళ్ల పాలనలో అందరికీ అర్థమైందన్నారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి జాతీయ పార్టీగా ప్రకటించుకుని తమ వైఫల్యాన్ని చూపించుకున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు శాసనసభకు హాజరుకాకుండా ఫెయిలయ్యారన్నారు. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల కోసం ఏర్పాటైందని చెప్పుకున్న పార్టీ కేవలం నలుగురికే పరిమితమై విఫలమైందన్నారు. అసలు బీఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటోంది? యువరాజుకు పట్టం కట్టాలనా? లేక యువరాణికి పట్టం కట్టాలనా? అని ప్రశ్నించారు. ఈ యువరాణి, యువరాజు అనేక కుంభకోణాల్లో కూరుకుపోయారని ఎద్దేవా చేశారు. ప్రతి కుంభకోణంలో బీఆర్ఎస్ పాత్రే ఉన్నదని ధ్వజమెత్తారు. ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కూడా గులాబీ పార్టీ ఘోరంగా విఫలమైందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణను అన్ని రంగాల్లో పునర్ నిర్మిస్తామని పదేపదే మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు కేవలం కుటుంబ నిర్మాణమే జరుపుకున్నారని ధ్వజమెత్తారు. సిల్వర్ జూబ్లీ వేడుకల తర్వాత సేనాధిపతి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి విఫలమైన కేసీఆర్ ఇక ఆ పార్టీకి వీఆర్ఎస్ ఇస్తే మంచిదని సెటైర్ వేశారు.

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు తెలంగాణ ప్రభుత్వం సంతాపం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి తెలంగాణకు తిరిగి వచ్చారు. అనంతరం గురువారం ఉదయం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయం లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి, కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, అందుబాటులో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతులకు సంతాపం గా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం కశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పౌరులను సేఫ్‌గా తీసుకురావడంపై అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది.

## డి వడ్డిపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ – విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): గురువారం డి.వడ్డి పల్లి గ్రామం పంచాయితీ నందు గ్రామ సర్పంచ్ వేపమాను చెంచమ్మ అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మరియు సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ వీరయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులు వెల్ఫేర్ అపర్ణ మహిళా పోలీస్ కే సుగుణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమాను వెంకటపతి బసవయ్య గారి మహేంద్ర బత్తల పెద్దబ్బయ్య నంద్యాల సుబ్బయ్య నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# అమరావతిలో ప్రధాని షెడ్యూల్ ఇదే



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం:న్యూస్) ప్రధాని మోదీ మే 2వ తేదీన అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఆరోజు మ. 3 గంటలకు ఆయన గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. మ.3.30 గంటలకు అమరావతికి వచ్చి 1.1 కి.మీ మేర 15 నిమిషాలపాటు రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ను సందర్శిస్తారు. సా.4 నుంచి 5 వరకు సభలో పాల్గొని తిరుగు ప్రయాణమవుతారు.

## రంగన్నగూడెం మెరిట్ విద్యార్థి దేవరకొండ హేమంత్ సాయికుమార్ కు స్కాలర్షిప్ అందజేసిన "ఆళ్ళ"



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్ )కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెంకు చెందిన దేవరకొండ హేమంత్ సాయికుమార్ మండలంలో 10వ తరగతి పరీక్షల్లో 580 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిన సందర్భంలో ఈరోజు ఉదయం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాలులో గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య తదితరులు సాయికుమార్ ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం



సాయికుమార్ కు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు తమ స్వంత నిధుల నుంచి రు.5,000 లు మెరిట్ స్కాలర్షిప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రంగన్నగూడెం నుండి గతంలో ఎంతోమంది విద్యార్థులు మెరిట్ సాధించి ఐఐటి, బిట్స్ పిలాని లాంటి పేరున్న సంస్థల్లో సీట్లు సాధించారని, ఇదే గ్రామానికి చెందిన పుసులూరి రవికిరణ్ సివిల్స్ లో 655 ర్యాంకు సాధించి ఐ.సి.ఎల్.ఎస్. కు ఎంపికయ్యారని, తుమ్మల కృష్ణచైతన్య జాతీయ స్థాయిలో 72వ ర్యాంకు సాధించి ఐ.ఎఫ్.ఎస్. కి ఎంపికయ్యారని సాయికుమార్ కూడా వారి బాటలోనే భవిష్యత్తులో కష్టపడి సివిల్స్ లో ర్యాంకు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, మందపాటి రాంబాబు, కసుకుర్తి సాంబశివరావు, వీర్ల సుబ్బయ్య, దేవరకొండ గణేష్, పంచాయితీ కార్యదర్శి ఎస్.పద్మ, సాయికుమార్ తల్లిదండ్రులు దేవరకొండ వెంకటప్పయ్య, మాణిక్యం, షిఫ్ట్ ఆపరేటర్ దేవరకొండ శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన



గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్): ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల కొయ్యూరు గ్రామంలో నవోదయం 2.0 లో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు. సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన మరియు నాటు సారాయి వలన కలిగే అనర్ధాలు పై అవగాహన సదస్సు నిర్వహించి, నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మటం, చట్ట ప్రకారం నేరమని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ, గ్రామ పెద్ద కొల్లి లక్ష్మి నారాయణ మరియు గ్రామ పెద్దలు కొయ్యూరు గ్రామ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గన్నవరం ఎక్సైజ్ సిఐ డి.సురేఖ, ఎస్సై సి హెచ్. అల్లూరయ్య మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారు మెట్టు మెట్ల పూజోత్సవ వేడుక



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్, ఏప్రిల్ 24( శుభోదయం న్యూస్): బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం నుంచి 130 మంది శ్రీవారి భక్తులు మెట్ల పూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండలంలోని కానుమోలు, బాపులపాడు, రేమల్లి ,రంగన్నగూడెం గ్రామాల నుంచి మహిళా భక్తులు పాల్గొన్నారు. శ్రీవారి మెట్టు మెట్ల పూజోత్సవ వేడుకలో భాగంగా మెట్టు, మెట్టుకు పసుపు, కుంకుమ పెట్టుకుంటూ పాల్గొనడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని భక్తులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత గన్నవరం ఖండ సంయోజిక్ యడవల్లి పాండురంగారావు మాట్లాడుతూ, తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి నడియాడిన సోపాన మార్గం ప్రతిభక్తుడు వారి వారి జీవితంలో ఒక్కసారైనా మెట్లుమార్గంలో చేరి స్వామివారిని దర్శించుకోవాలని కోరిక కలిగి ఉంటారు. అది ఈ రకంగా నెరవేరడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని కొనియాడారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు మాత్రమే వారి దర్శనం కోటి జన్మల పుణ్యఫలం ఈ కార్యక్రమం ఉద్దేశం సర్వేజనా సుఖినోభవంతు అనే నినాదంతో ముందుకు రావాలన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రమంతా విస్తారంగా వర్షాలు కురిసి పాడిపంటలతో కలకల్లాడాలని ఆ భగవంతున్ని భక్తులందరూ కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహంతి శ్రీనివాసరావు, మందవ రాజ్యలక్ష్మి, వివిధ గ్రామాల శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గాంధీ బొమ్మ సెంటర్ నందు మజ్జిగ వితరణ



గన్నవరం నియోజవర్గం ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 24మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ వారు గాంధీ బొమ్మ సెంటర్ నందు మజ్జిగ వితరణ కార్యక్రమం జరిపినారు. ఈరోజు మజ్జిగ వితరణ మోటమర్రి శేఖర్ సుజాత దంపతులు, సుజాత పుట్టినరోజు సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. భారతమాత ముద్దుబిడ్డ భారతరత్న సచిన్ టెండుల్కర్ కు 52వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.భారతదేశంలో పంచాయతీరాజ్ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన మానవతా సేవా సంస్థ తరఫున శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే కాశ్మీరులోని పహల్గావ్ లో జరిగిన ఉగ్రముకల దాడులలో బలైపోయిన యాత్రికుల కుటుంబాలకు మన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఉగ్రవాదానికి మన నిరసన వ్యక్తం చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించడం జరిగినది తదనంతరం భారత ప్రభుత్వానికి మన మద్దతు తెలుపుతూ సంఘీభావ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గన్నవరం మానవతా శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలుక పాడులో ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు నిధులు పక్కదారి పట్టించవద్దు



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్ ),ఏప్రిల్ 24 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టించవద్దని వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు అన్నారు. ఉంగుటూరు మండలం పొట్టిపాడు శివారు ఆనందపురం,ఎలుకపాడు గ్రామాలలో గురువారం ఉపాధి హామీ పని ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు సిమెంటు రోడ్లకు, మినీ గోకులం షెడ్లకు,గ్రామ సచివాలయాల భవనాలు నిర్మాణాలకు, ప్రహరీ గోడల నిర్మాణాలకు తదితర ఇతర పనులకు కేటాయించడం వలన ఉపాధి కూలీలకు పనులు లేక ఉపాధి కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను పాలకులు ప్రభుత్వాలు ఇతర పనులకు కేటాయించడం వల్ల కూలీలకు పని లేకుండా పోవడంతో పాటు, ఈ పథకానికి వారిని దూరం చేయాలనే కుట్రలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలకు పనులు లేని రోజుల్లో 200 రోజులు పని కనిపించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు, తాగునీరు మజ్జిగ ప్రథమ చికిత్సకు మందులు పనిముట్లు పలుగు,పార గడ్డపార తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పథకం కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్.ఎస్.సి 2025 పబ్లిక్ పరీక్షల్లో హనుమాన్ జంక్షన్ నారాయణ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉతీర్ణత



గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్:ఏప్రిల్ 24( శుభోదయం న్యూస్)బాపులపాడు మండలం,స్థానిక హనుమాన్ జంక్షన్ నారాయణ పాఠశాలలో మార్చ్ 2025 ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉతీర్ణత సాధించారని 571 మార్కులతో మొదటి స్థానంలో కళ్ళగుంట.శ్రీ మహా లక్ష్మి తండ్రి కళ్ళగుంట శ్రీనివాసరావు ,570 మార్కులతో రెండొవ స్థానంలో ఇద్దరు బెజవాడ శ్రీ సాయి వర్ష, తండ్రి. బెజవాడ సతీష్, కొండేటి మురళి ప్రశాంత్ తండ్రి కొండేటి.శ్రీనివాసరావు,554 మార్కులతో మూడవ స్థానంలో షేక్. సాయి పర్వీన్ తండ్రి షేక్.హుస్సేన్ విజయతలుగా నిలిచారని పాఠశాల స్థాపించిన తరువాత మొదటి సంవత్సరం విద్యార్థులు కావడమే కాకుండా నూటికి నూరు శాతం ఉతీర్ణత సాధించడం తల్లిదండ్రులు, ఉపాద్యాయులు ఎంతగానో గర్వించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డి.సత్తి రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ జె.వీరాంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రవీణ్ కుమార్, అకాడమిక్ డీన్. ఆర్. దుర్గా శంకర రావు , ఎస్.ఎస్.సి ఇంచార్జి తాడేపల్లి ఆశ లత, ఏవో కే.శ్యాం ప్రసాద్, ఉపాద్యాయని ఉపాద్యాయులు పాల్గొన్నారని పాఠశాల ప్రిన్సిపాల్జి.ప్రవీణ్ కుమార్ అన్నారు.

## డి.ఈ.ఓ జనార్దన్ రెడ్డిని సన్మానించి ప్రైవేటు సంస్థలు.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): ఆర్ టి ఈ (12)1 %ఎ% ఆన్లైన్ పోర్టల్ రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికై వినతి పత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(.2025 సంవత్సర 10వ తరగతి ఫలితాలను ఏపీ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ 23వ తేదీన విడుదల చేశారు. ఈ ఫలితాల్లో నంద్యాల జిల్లా గత సంవత్సరాల కంటే ఈ సంవత్సరమే అధిక శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో17వ స్థానంలో నిలిచింది. ఈ శుభ సందర్భంగా నంద్యాల జిల్లా ఏపీ పి ఎస్ ఏ సంఘ సభ్యులు అందరూ కలిసి మన నంద్యాల ప్రస్తుత డీ.ఈ.వో శ్రీ పి. జనార్ధన రెడ్డిని గౌరవపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంలోనే ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలైన ఆన్లైన్ ఓటర్ రిగార్డింగ్ 12(1) %ఎ% ఆర్.టి.ఈ. అడ్మిషన్ల స్కూల్స్ రిజిస్ట్రేషన్ ఆన్ ఆన్లైన్ పోర్టల్ సంబంధించి ఖచ్చితమైన ఫీజులపై వివరణ వంటి విషయాల సవరణపై సమయం ఇవ్వవలసినదిగా కోరుతూ ఎంజెఎఫ్. లయన్. ఎం. జి. వి. శ్రీరవీంద్రనాథ్(జిల్లా ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఏ), శ్రీ దండే.దస్తగిరి (రీజినల్ ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఏ), బాలచంద్రుడు (టౌన్ ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఏ), పడకండ్ల. సుబ్రహ్మణ్యం, రసూల్ ఆజాద్, సి. ఆరిఫ్ హుస్సేన్, కిరణ్ ఆనంద్ తదితర ప్రముఖులు కలిసి విజ్ఞప్తి పత్రాన్ని డీఈవోకి అందజేశారు.

## రెండవ రోజు నిరసన చేస్తున్న జనసేన నాయకులు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రదాడి కి నిరసనగా నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు.టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ సమక్షంలో మౌన దీక్ష చేశారు.దీక్షల లో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాద దాడిలో చనిపోయిన 26 మంది ఆత్మలకు శాంతి కలగాలని కోరారు. ఈ మౌన దీక్షలో రాష్ట్ర రాంచరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి, జనసేన నాయకులు, నాగేష్, సుధా మోహన్ రెడ్డి,సాయి,రాజు,షబ్బీర్, జనార్ధన్,వీర మహిళలు సంఘ జయంతి, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మండే ఎండ.. కనిపించని నీడ - 45 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతల్లో 'రెంటచింతల'



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): భానుడి భగభగలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వేసవికాలంలో మండల కేంద్రమైన రెంటచింతలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న క్రమంలో ప్రయాణికులు బస్సుల కోసం ఎండలో ఎక్కువ సమయం నిరీక్షిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం రెంటచింతలలో 45 డిగ్రీలు, గురువారం 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్న క్రమంలో ప్రధాన రహదారిపై చంటి పిల్లలతో మహిళలు, వృద్ధులు పడుతున్న కష్టాలు ఇక చెప్పక్కర్లేదు. ఉదయం 10 గంటల లోపే ఎండ తీవ్రత అధికమవుతోంది. దీంతో ప్రజలు బయటికి వెళ్లాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఎండలో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వడగల్పులు వీస్తుండడంతో ఎక్కడ వడదెబ్బకు గురవుతామో అని వారు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డుపక్క ఉన్న వృక్షాల కింద నీడన తరదాచుకునేవారు. అయితే బస్టాండ్ వద్దనున్న వృక్షాలను ఇటీవల కొంతమంది పెకిలించడంతో నిలువ నీడ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంతోమంది ప్రయాణికులు మండే ఎండలో బస్సులు కోసం నిరీక్షిస్తూ కనీసం నీడ లేకపోవడంతో వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

## అక్బర్ నగర్ లో ఎన్టిపిసి బూడిద పైప్ లైన్ పగిలి ఇండ్లలోకి చేరి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన.... పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): నిర్లక్ష్యంగా వహించిన ఎన్టిపిసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ వంశీకృష్ణ.ఫ్లాయాష్ అనేది ఒక విషపూర్తిమైంది. అలాంటి విషయం లో ఎన్టిపిసి యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలి.ఈ యాష్ వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి.బూడిదతో నిండిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చిన ఎంపీ వంశీకృష్ణ పైప్ లైన్ ప్రమాదంపై ఎన్టిపిసి అధికారులతో చర్చించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ.రామగుండం ప్రజల రక్షణే ఎన్టిపిసి ప్రథమ బాధ్యత.ఈ నిర్లక్ష్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తా.ఈ ఘటనపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రికి లేక రాయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకు వెళ్తాను.ప్రమాదం జరిగిన వెంటనే బాధిత కుటుంబాలను కలిసి సహాయక చర్యలు చేపట్టవలసిన అధికారులు స్పందించకపోవడం శోచనీయం.దేశానికి వెలుగులను అందిస్తున్న ఎన్టిపిసి సంస్థ రామగుండం ప్రజలను చీకటమయంలో నెట్టివేయడం సరికాదు.ఎన్ టి పి సి



సంస్థ సేఫ్టీ ప్రమాణాలను పాటించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉంటుంది.ఇప్పటివరకు సి ఎస్ ఆర్ నిధులనుంచి ఎన్ని రామగుండం ప్రాంతానికి కేటాయించారు సమాధానం చెప్పాలి. ఎన్ టి పి సి రామగుండం ప్రజల రక్షణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి. రామగుండం ప్రజలు ఎన్టిపిసి సంస్థకు సహకరిస్తున్నారు. అలాగే ప్రజల యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత ఎన్ టి పి సి సంస్థ పై ఉంది.

## : ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం




రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడంలో, స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీ రాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని మండల టీడీపీ నేత గొంటు సుమంత్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరోజినీ దేవి ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వశక్తిని కలిగించటం, స్థానిక సమస్యలకు స్థానికంగా పరిష్కారాలు చూపించడం వంటి లక్షలతో ఏర్పాటైన ఈ వ్యవస్థ ఏర్పాట్ల ద్వారా ప్రజల ప్రాధాన్యత పెరిగి, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయన్నారు. ఎక్కడా లేనివిధంగా మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఉండటం గర్వకారణమన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయుటలో అధికారులు గ్రామస్థాయిలో పంచాయతీలు కల్పించారని, ఇందులో భాగస్వాములైన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపారు. కార్యక్రమంలో టీడీపీ నేత బోడపాటి రామకృష్ణ, విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు, కార్యాలయ,ఎన్ ఆర్జీఎస్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ‘వీరవల్లి గ్రామ అభివృద్ధి కమీటి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఘన సత్కారం...‘




గన్నవరం:నియోజవర్గం ఇంచార్జ్:సురేష్ (శుభోదయం:న్యూస్)ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో సత్తా చాటిన బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని వాణి విద్యానికేతన్ , గీతాంజలి , జడ్పీ హై స్కూల్ విద్యార్థులను గ్రామ అభివృద్ధి కమీటి ఆధ్వర్యంలో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పిల్లా రామరావు, సొసైటి బ్యాంకు మాజీ అధ్యక్షుడు లంక సురేంద్ర మోహన బేనర్జి, గ్రామ అభివృద్ధి కమీటి అధ్యక్షుడు గుండపనేని ఉమావరప్రసాద్, మాజీ సర్పంచ్ పిల్లా రామరావు ఉప సర్పంచ్ లంక అజయ్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి మండాది రవీంద్ర పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మార్కులు సాధించి మండలంలో మొదటి , ద్వితీయ స్థానాలు నిలిచిన వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు షేక్ జలీల హా (590 ) మండలం ద్వితీయ స్థానం సాధించిన జీ. శావ్యశ్రీ (589) గీతాంజలి స్కూల్ విద్యార్థి జహ్నవి దేవి (587) ప్రభుత్వ పాఠశాల్లో అత్యధిక మార్కులు సాధించి మండలం ఫస్ట్ వచ్చిన వీరవల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు హేమంత్ సాయి( 580 ), సిహెచ్ సునీత (572) అలుగుల మహిమకాంక్ష (563) పాటు స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ , మన్మోహన్ , జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయరాలు నిర్మలకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కారించారు.. అనంతరం గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకారం అభినందనీయం అన్నారు .వాణి విద్యానికేతన్ స్కూల్ విలువలతో కూడిన విద్యను అందిస్తూ, సమాజానికి ఉత్తమ పౌరులను తయారు చేస్తోందని చెప్పారు. క్రమశిక్షణను అలవర్చడంతో పాటు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాన్ని పెంపొందిస్తూ, వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోందని తెలిపారు. అనంతరం గీతాంజలి స్కూల్ మన్మోహన్ మాట్లాడుతూ మన గ్రామంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభంజనం సృష్టించడం ఫలితాల్లో వంద శాతం అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయదుందుబి మోగించామన్నారు. వాణీ విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ మాట్లడుతూ మంచి క్రమశిక్షణ, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, విద్యార్థుల్లో ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్‌కు కారణంగా పదోతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ మార్గదర్శకం లో ప్రణాళిక బద్ధంగా చదవడం వల్ల మంచి మార్కులు సాధించగలిగామని విద్యార్థులు తెలియజేశారు. జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయరాలు నిర్మల మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండనేని వేణగోపాల్ వాణి విద్యానికేతన్ స్కూల్ అధినేత కరస్పాండెంట్ నందిగం రవికుమార్ , గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ మన్మోహన్, లంక కిషోర్ , నళీనికాంత్ , బ్యాంకులు సీఈవో బాలాజీ , ఉద్యోగులు ఏసు, లంక అనంద్ , కాళీదాసు, అనిత , మణి, రామరావు విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు వీరవల్లి, ఉమామహేశ్వరపురం, రంగన్నగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీగా దూబగుంట్ల.. ప్రశంసా పత్రం అందుకున్న సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి ...





పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): మండలంలోని దూబగుంట పంచాయతీ జిల్లాలో ఉత్తమ పంచాయతీ కింద ఎంపికయింది ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి గురువారం నాడు ఒంగోలు నగర పంచాయతీ మేయర్ గంగాడు సుజాత జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపీ టూరిజం పర్యాటక శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు ఒంగోలులోని మల్లయ్యింగంభవన్ జరిగిన ఈ వేడుక కార్యక్రమంలో పలువురు అధికారులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న కందుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ నిధులతో పాటు సొంత నిధులు నిలిచి గ్రామాభివృద్ధికి కృషి చేశామన్నారు నేటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు గ్రామంలో బోర్లు వేసి సమస్యను పరిష్కరించామన్నారు తో పాటు బీసీ కాలనీ మెయిన్ విలేజ్ లో విద్యుత్ సమస్య లేకుండా స్తంభాలను వేయించి విద్యుత్ దీపాలు వెలిగేలా చేస్తున్నామన్నారు ఇటీవల గవర్నమెంట్ మంజూరు చేసిన రెండు కోట్ల యాభై లక్షలు నిధులతో అనుమనిగిరి నుంచి తారు రోడ్డుతో పాటు సిమెంట్ రోడ్డు కూడా వేశామన్నారు ఉత్తమ పంచాయతీ అవార్డు తమ బాధ్యతను పెంచిందని మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆ భగవంతుడు తమకు అవకాశం ఇవ్వాలని శ్రీనివాసరెడ్డి కోరారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన గంట వెంకటరమణారెడ్డి



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లాదోర్నాల మండలం కడపరాజుపల్లె గ్రామంలో వట్టి రమణా రెడ్డి గారి కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన దోర్నాల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి గారు, బూత్ కన్వీనర్ గుంటూరు గాలిరెడ్డి గారు మరియు కడపరాజుపల్లె వైసీపీ నాయకులు అదేవిధంగా దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చెరువు దగ్గర ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేసిన డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్






(శుభోదయం న్యూస్) : ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్: గురువారం డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెలికల్లు చెరువు మార్ల గుంట చెరువు నందు వేసవి సెలవులు దృష్ట్యా చెరువులో పిల్లలు ఈతకు దిగి ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉన్నందున అట్టి ప్రమాదాలు నివారించుటకు గాను ప్రమాద సూచికను తెలియజేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ వారి సిబ్బంది కానిస్టేబుల్ గురవయ్య రవితేజ వెంకటేశ్వర్లు వెంకటరమణఅదేవిధంగా దివ్య చక్ర వాహనంలో ఐదు మందితో కలిసిపోతున్న ఒక ఫ్యామిలీ ని చూసి ఇలా మీరు పోవటం వల్ల జరగబోయే రోడ్డు ప్రమాదాలు గురించి వివరించి వాళ్లకి కౌన్సిలింగ్ ఇచ్చి వేరే వాహనంలో వెళ్లాలని సూచించారు.

## మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో విషాదం





పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గ్రామ శివారు లో ఉన్న పెద్దబావిలో ఈతకు వెళ్లి వేమవరపు జస్వంత్ 9 సం,,పప్పుల యేసు రాజు 16 సం,,ఇద్దరు చిన్నారులు మృతి.

## తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన రెంటచింతల విద్యార్థి టాపర్ - 3 గా రాణించిన విద్యార్థి మోర్తల సుబ్బారెడ్డి



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ఇటీవల ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రెంటచింతల విద్యార్థి మోర్తల సుబ్బారెడ్డి టాపర్ -3 గా రాణించి సత్తా చూపాడు. విద్యార్థి సుబ్బారెడ్డి హైదరాబాద్ నారాయణ విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ పరీక్షలు రాశాడు. పరీక్ష ఫలితాల్లో 453 మార్కులు సాధించి టాపర్ - 3 గా నిలిచాడు. కెమిస్ట్రీ, పార్ట్ 3- ఫిజిక్స్ సబ్జక్ట్స్ లో 60 కి 60, పార్ట్ 2- గణితం (ఎ) లో 75 కి 69, (బి) లో 75 కి 72, సంస్కృతం లో 100 కి 98, పార్ట్ - 1 ఇంగ్లీష్ థియరీ లో 80 కి 74, ప్రాక్టికల్స్ లో 20 కి 20 మార్కులు సాధించి సత్తా చాటి టాపర్ గా నిలిచి రెంటచింతలకు ప్రతిష్ఠ తెచ్చాడు. విద్యార్థి తండ్రి ఉమామహేశ్వర్ రెడ్డి స్థానిక వైకాపా నేత కాగా తల్లి మాధవి గృహిణి. ఇంటర్మీడియట్ ఫలితాల్లో టాపర్ గా నిలిచిన విద్యార్థి సుబ్బారెడ్డిని పలువురు అభినందించారు. విద్యాభ్యాసంలో అత్యున్నతంగా ఎదుగుతూ మరెన్నో విజయాలు సాధించాలని అభిలాషిస్తూ పలువురు విద్యార్థి తండ్రికి శుభ సందేశాలు తెలిపారు.

## జాతీయ పంచాయతీరాజ దినోత్సవ వేడుకలు నిర్వహించిన అధికారులు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానికంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయత్ రాజ్ దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో విశ్వ మోహన్ మాట్లాడుతూ గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో పంచాయతీరాజ్ ఉద్యోగులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను ఆయన వివరించారు.అనంతరం పారిశుద్ధ కార్మికులు బాలప్ప (చెన్నంపల్లి), రామాంజనేయులు (ఎర్రగుడి), చిన్న రంగన్న (ఉప్పర్లపల్లి), రంగస్వామి (రాతన )లకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం,రాతన పంచాయతీ కార్యదర్శి శివ, సిబ్బంది శేఖర్,చెన్నప్ప, వినోదు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం.....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని బొందిమాడుగుల గ్రామ సచివాలయ కార్యాలయంలో గురువారం సర్పంచ్ చౌడప్ప నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు సమక్షంలో పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు శామ్యూల్, రాజశేఖర్, మద్దిలేటి లకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏరూరు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నాయకులు ఏరూరు లక్ష్మీనారాయణ కుమారుడు తరుణ్ కుమార్, జ్యోతి ల వివాహ వేడుకలు వరుని స్వగృహంలో వారి బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకలకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారుడు శభాష్ పురం హనుమంతు, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప, ఆమీనాబాద్ రామాంజనేయులు ,సర్పంచ్ లు షేక్ లడ్డు కమల్ భాష, పగిడిరాయి బోడి బండ హనుమంతు ,ఎంపీటీసీ పుష్పావతి, వైసిపి నాయకులు జొన్నగిరి రఘు,పకీరప్ప, ముక్కెళ్ల లక్ష్మణస్వామి, కొట్టాల సయ్యద్ హుస్సేన్ బాషా, గంగాధర్, వెంకటేష్ ఓబులేష్ గోవిందరాజులు, రామాంజనేయులు యాదవ్, బద్రి పలువురు ప్రభుత్వ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు , ప్రజలు హాజరై నూతన వధువు వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎరూరి కిష్టమ్మ,లక్ష్మీ నారాయణ,గోవింద రాజులు,ఓబులేసు, పెండేకల్ గ్రామ ప్యాట్లా సుశీల ప్యాట్ల రంగస్వామి,ముక్కెల్ల ఆరవ లక్ష్మణ స్వామి,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## : చిరు వ్యాపారస్తులకు ప్రత్యనాయం చూపకుండా షాపులను ద్వాంసం చేయటం దుర్మార్గం గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం నియోజకవర్గం ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్ ): గన్నవరం గ్రామ గాంధీ బొమ్మ సెంటర్లో గత40సంవత్సరాలనుండి చిరువ్యాపారస్థులుకూరగాయలు, పూలకోట్లు, టి షాపులు, ఫ్రూట్స్ షాపులు, పెట్టుకొని జీవిస్తున్నారు వారిని ఈ రోజు ఉదయం పోలీసులు, రెవిన్యూ, పంచాయితీ అధికారులు వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ప్రోక్లులైనలతో ద్వాంసం చేయటం దుర్మార్గమని జిల్లా కలెక్టర్ గారిని జోక్యం చేసుకొని భాధితులకు న్యాయం చేయాలని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అర్జిద్వారావిజ్ఞప్తిచేసారు.బాధితులు జరిగిన ఘటనపై వారి ఆవేదన నాదృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించాను. భాధితులతో మాట్లాడిన తరువాత తమరికి తెలియ జెస్తున్నాను మొదట కాళీ చేయమని అధికారులు బాధితులకు నోటిసులు ఇచ్చారు కాని వీరి జీవనాదారం చుపకుండా వారిని భయ పెట్టి కేసులు పెడతామని బెదిరించి ఈ రోజు షాపులు అన్ని ద్వాంసం చేయటం పేదలమీద దాడీ చేయటమే నని తమరికి తెలియ జెస్తున్నాను. అన్నారు.వీరి బ్రతుకు దేరువు చూపకుండా ఎలా చేస్తారు. అందువలన కలెక్టర్ గారు జోక్యం చేసుకొని జరిగిన నష్టానికి పరిహారం ఇప్పించాలని కోరుతున్నాను అని అన్నారు.అలాగే వారి జీవనాదారం కొరకు ప్రత్యామ్నాయం చూపించగలరని భవిస్తున్నాను.లేనియడల భాదితులు నిరసనగా అందోళనకు దిగుతారని తమరికి తెలియ జెస్తున్నాను.

## ప్రభుత్వ భూముల ఆక్రమణల నుంచి కాపాడండి :యార్లగడ్డ



గన్నవరం : నియోజకవర్గంలో ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్ )జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఆక్రమణల నుండి కాపాడాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు సూచించారు. గురువారం మధ్యాహ్నం మచిలీపట్నంలో జరిగినజిల్లా సమీక్షా మండలి సమావేశం లో ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ వాళ్లను కాపాడలేనప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు ఉండేటని యార్లగడ్డ ప్రశ్నించారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన మన రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధ కృషి చేయాలని కోరారు. రైతుల సమస్యలను అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని రైతులను ఎక్కువసార్లు ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం వలన ప్రయోజనం లేదన్నారు. ముఖ్యంగా రైతులకు సాగునీరు సకాలంలో అందించడంతోపాటు కాలువ చివరి భూములు కూడా పుష్కలంగా సాగునీరు అందించగలిగితే రైతు ఇబ్బందులు చాలావరకు తొలిగిపోతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ని జిల్లాలో ఒకసారి పరిశీలిస్తే మన జిల్లా నుంచి ఎక్కువ శాతం వలసలు ఉన్నాయని వలసల నివారణకు పారిశ్రామిక అభివృద్దే శరణ్యమన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయగలిగితే మన జిల్లా నుంచి యువత వలసలు ఆగిపోతాయని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత కుటుంబ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెద్దపేట వేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో జిల్లా అభివృద్ధి పాటుపడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని మరోసారి కోరారు.

## ద ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24, శుభోదయం న్యూస్: ద ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణద ఆదర్శ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మల్కాజ్గిరి శాఖ అధికారి పడకంటి వెంకటేశము ఆధ్వర్యంలో సైబర్ ఆర్థిక నేరగాల మోసాల తీరు అనే పుస్తకాన్ని అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ హౌస్ పేట్ బషీర్బాగ్ లో హౌస్ ఆఫీసర్ సీఐ ఏ.నాగరాజు,గురువారం ఆవిష్కరించారు.సీఐ ఏ నాగరాజు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పుస్తకము చాలా ఉపయోగకరంగా ఉందని ప్రశంసించారు. సైబర్ మోసాల గురించి మంచి అవగాహన కలిగేలా మంచి విషయాలను వివరించారు అని చెప్పారు. వారితో పాటు వారి ఆఫీస్ ఆఫీసర్, ఇబ్బంది పాల్గొన్నారు.అందరికీ కూడా ఆదర్శ బ్యాంకు సైబర్ క్రైమ్ మోసాల గురించి రచించిన పుస్తకాలను వారికి ఇవ్వడం జరిగింది.

శుభోదయం
శుక్రవారం -25-ఏప్రిల్-2025

# ఎస్సీ కార్పొరేషన్ లోన్ డేట్ పొడిగించడం జరిగిందని తెలిపిన లింగసముద్రం ఎంపీడీవో



లింగసముద్రం కే సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలంలోని షెడ్యూల్ కులముల వారికి మాత్రమే ఎస్సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన లోన్లు ఆన్లైన్ చేసుకొనుటకు అపోబమ్స్ వెబ్ సైట్ నందు వారు అప్లై చేసుకొనుటకు 13. 05. 2025 వరకు అవకాశం కల్పించి ఉన్నారు ఈ అవకాశంను ఎస్సీ లబ్ధిదారులు వినియోగించుకోనవల్సిందిగా కోరాడమైనది .ఆన్లైన్ నందు అప్లై చేసుకొనుటకు అవకాశము కలదు వారికి వయోపరిమితి 21 సంవత్సరముల నుంచి 50 సంవత్సరముల లోపు. ఆధార్ కార్డు. క్యాస్ట్ సర్టిఫికేట్ ఇన్కమ్ సర్టిఫికేట్ .రేషన్ కార్డు. ఫోటో ఒకటి ఆధార్ నెంబర్ తో లింక్ అయినా ఫోన్ నెంబర్ తో సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఆన్లైన్ చేసుకొనవలని లింగసముద్రం ఎంపీడీవో కటా శ్రీనివాసరావు తెలిపారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును పరిసిలించిన.... డివిజనల్ పంచాయతీ అధికారి కె కృష్ణ మోహన్



లింగసముద్రం కె సురేష్ (శుభోదయంన్యూస్): లింగసముద్రం మండలంలోని చిన్నపని మరియు పెద్ద పవని గ్రామములో జరుగుతున్న ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త సేకరణ మరియు చెత్త నుండి సంపద తయారీ కేంద్రము ను మరియు పెద్దపవని నందు ఏర్పాటుచేసిన చేతి పంపు ను తనిఖీ చేసి క్లాప్ మిత్ర లకు. క్లాప్ షెడ్ లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు డివిజనల్ పంచాయతీ అధికారి కె కృష్ణ మోహన్ తగు సూచనలు ఇచ్చి ఉన్నారు వారితో శ్రీయుత మండల విస్తరణ అధికారి కట్టా శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది.

## నూతన మందిరం నిర్మాణం కొరకు ఎవరైనా దాతలు ముందుకు రండి.



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం బొందిమడుగుల పంచాయతీ లింగనేని దొడ్డి గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ఉన్న ఎల్ షాద్ ఇ క్రీస్తు మహిమ మినీ స్ట్రీట్ కొన్ని రోజుల క్రితం కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది.అదే స్థలంలో కొత్త ప్రార్థన మందిరాన్ని ఎల్ షాది క్రీస్తు మహిమ మినీ స్థానిక సంఘం పెద్ద మోషయి నూతన మందిర నిర్మాణ పనులు చేపట్టారు లెంటల్ లెవెల్ దాకా దాదాపు 7 లక్షల సొంత ఖర్చుతో మరియు ఆయన సొంత స్థలంలో నిర్మాణ పనులు చేపట్టాడు నూతన మందిర నిర్మాణం కొరకు తమ వంతు సహాయం చేయాలని మోషయి.కోరారు. మందిర నిర్మాణం కొరకు దాతలు ముందుకు సహాయం చేయాలని వారు మొబైల్ నెంబర్ 9502036035 సహాయం చేయాలని మో షాయి కోరారు

# గ్రామాల అభివృద్దే ధ్యేయం : యార్లగడ్డ



ఉంగుటూరు: గన్నవరం : నియోజకవర్గం:ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్ ) నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ను గురువారం రాత్రి ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవతరగతి లో జిల్లా ఫస్ట్ సాధించిన దుర్గ యశ్వంత్(591), ద్వితీయస్థానం సాధించిన నాగేంద్ర (589)లతోపాటు 504 మార్కులు పైన సాధించిన 10 మంది ఇందుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికుల వినతి కి సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజీలోతు ఎక్కువగా ఉండటంతో గ్రామస్తులు డ్రైనేజీ లో పడి గాయలపాలవుతున్నారని సమస్య ను పరిష్కరించాలని కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ సమస్య లు తెలుసుకునేందుకు వచ్చానని చెప్పారు. నియోజకవర్గం మొత్తానికి రూ. 22 కోట్లు ఉపాధి నిధులు వస్తే ఈగ్రామానికి రూ. 91 లక్షలు ఇచ్చానని వివరించారు. నియోజకవర్గం లో తాను ఎమ్మెల్యే అయిన తరువాత ఇప్పటి వరకు 6700మందికి ఉద్యోగాలు ఇప్పించానని గుర్తుచేశాసారు. ప్రజలపై తప్పుడు కేసులు పెట్టలేదు పెట్టబోనని భరోసా ఇచ్చారు. మరో 18నెలల్లో మలవల్లి గ్రామంలోని మోడల్ పారిశ్రామిక వాడలో 300 కంపెనీలు రానున్నాయని తద్వారా నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుంది అన్న ఆశాభావం వ్యక్తం చేశారు. తానుఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. మరో సంవత్సర కాలంలో నియోజకవర్గంలో 15వేల మందికి



ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నీటి కొరత తీర్చడానికిరెండు చేతి పంపులు కావాలని స్థానికుల కోరగా వెంటనే వెంటనే చేతిపంపులు నిర్మించాలని అధికారులు ఆదేశించారు. విద్యుత్ ప్రమాద బాధతునికి సాయం చేస్తామని ఎస్ ఈ తో ఫోన్లో మాట్లాడి హామీ ఇచ్చారు. వివిధ కంపెనీల సిఎస్సార్ నిధులతో వైద్యశాలల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతిమూడునెలలకు రోగుల వద్దకు వెళ్లి రక్తపరీక్షలు చేయాలని వైద్యసిబ్బందికి అదేసలిచ్చారు . కంద్రిక రోడ్ లో విద్యుత్ తీగలు చేతికి తగులుతున్నాయని,వెంకటరామాపురంలో స్తంబాలు పడిపోయేలా వున్నాయన్న స్థానికుల ఫిర్యాదు పై స్పందించిన యార్లగడ్డ వారం రోజుల్లో సరి చేయాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు రాంబాబు, బెనర్జీ, లక్ష్మణ, రాము,తహసీల్దార్ నిర్మలకుమారి ఎండివో జోగేశ్వరావు,ఏవో హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మానికొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# 9మంది ఫీల్డ్ అసిస్టెంట్లు తొలగింపు.

| S.No | Block | Panchayat | Name of the FA | Persondays Generated |
|---|---|---|---|---|
| 1 | ALLAGADDA | GOPALAPURAM | Palle Raja Sekhar Reddy | 5276 |
| 2 | BANAGANAPALLE | RAMAKRISHNAPURAM | Kammapaleti Mahesh Chowdari | 7151 |
| 3 | BANAGANAPALLE | THIMMAPURAM | Chakali Shekar | 5411 |
| 4 | CHAGALAMARRI | NELAMPADU | Onteddu Venkateswarareddy | 3873 |
| 5 | GADIVEMULA | THIRUPADU | C Sekhar | 4517 |
| 6 | KOILKUNTLA | GUNJALAPADU | Poreddy Govinda Reddy | 6242 |
| 7 | MIDTHUR | KADUMUR | Sandepogu Ramesh | 6545 |
| 8 | NANDYAL | GUNTHANALA | Damera Ramesh Babu | 7280 |
| 9 | NANDYAL | RAYAMALPURAM | A Devanna | 6202 |

నంద్యాల రిపోర్టర్/ మోహన్ ( శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లాలో ఒక గ్రామ పంచాయతీలో సాధించవలసిన పని దినముల కన్నా తక్కువ పని దినములు కల్పించి, పనిలో అలసత్వం, నిర్లక్ష్య ధోరణి వహించిన తొమ్మిది మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించిన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నంద్యాల జిల్లా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఒక గ్రామ పంచాయతీలో సాధించవలసిన కనీస పని దినములు 7500 కంటే తక్కువ పని దినములు కల్పించిన తొమ్మిది గ్రామపంచాయతీల క్షేత్ర సహాయకులు డౌన్ గ్రేడ్ అయినందున వారిని విధుల నుండి తొలగిస్తూ కమిషనర్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినవి.

## పెద్ద దోర్నాల లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన.



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం ఉగ్ర దాడిని నిరసిస్తూ దోర్నాల లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ గురువారం సాయంత్రం జరిగింది. దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏరువ మల్లికార్జునరెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కేతి వెంకట మురళి ల ఆధ్వర్యంలో దోర్నాలో నటరాజ్ సెంటర్ లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఇలాంటి చర్యలు పునరా వృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తంగిరాల అశోక్ రెడ్డి షేక్ మంజూర్ జెడ్డా లక్ష్మయ్య పాండు కడిమెట్ల శ్రీనివాస యాదవ్ కే సుబ్బారెడ్డి ఈదర మల్లయ్య దొడ్డ శేషాద్రి షేక్ మౌలాలి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు.

## టూరిస్ట్ బస్సు కొండను ఢీకొని ఒకరు మృతి పలువురికి గాయాలు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం చిన్నారుట్ల గిరిజన గూడెం వద్ద టూరిస్ట్ బస్సు అదుపు తప్పి రోడ్డుకు పక్కన ఉన్న కొండను డి కొట్టడంతో ఒకరు మృతి పలువురు గాయపడ్డారు. బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగింది. గాయపడ్డ వారిని దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. దోర్నాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పిడిఎస్ యు విద్యార్థి సంఘం మరియు సువర్ణ భారతి కళాశాల ఆధ్వర్యంలో మండల్ టాపర్ గా నిలిచిన రక్షితకు అభినందన



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలో పదవ తరగతి ఫలితాలలో శిరివరం గ్రామానికి చెందిన రైతు బిడ్డ సి రక్షిత అనే విద్యార్థిని 591 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు శిరివరం గ్రామానికి చెందిన ఆనంద్ అనితలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు అయితే వీరికి ఇద్దరు కుమార్తెలు అందులో పెద్ద కుమార్తె రక్షిత కష్టపడి చదివి మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి స్థానాన్ని సాధించినందున రక్షతకు %ూణాఖ% విద్యార్థి సంఘం మరియు సువర్ణ భారతి కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అభినందించి సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థి సంఘం నాయకులు బాబావలి సువర్ణ హారతి కళాశాల సెక్రటరీ అనిల్ కుమార్ గారు సిబ్బంది రాము చిన్నమయ్య కోచింగ్ సెంటర్ నిర్వహికులు వెంకట్ పాల్గొన్నారు.

## జమ్మూ ఉగ్రదాడిని ఖండిస్తు ఒంగోలు ఎలక్ట్రానిక్ అసోసియేషన్ కొవ్వొత్తుల ర్యాలీ......



ఒంగోలు, శుభోదయం న్యూస్: జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి ఖండిస్తూ ఒంగోలు ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ అసోసియేషన్ మరియు ఒంగోలు ఎలక్ట్రానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ దగ్గర గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ దాడి లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,ఇటువంటి దాడులు మరలా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను, .నాగరిక సమాజం లో ఈ విధంగా కిరాతకంగా ప్రవర్తించే వారిని చట్టప్రకారం శిక్షించాలని కోరుతున్నాం, ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎలక్ట్రానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బా రావు కార్యదర్శి కోనంకి చిరంజీవి జయరాజ్ పివి శేషయ్య ఎ బి సి శ్రీనివాసరావు తెల్ల మేకల శ్రీనివాసరావు హుస్సేన్ భాష అనిల్ కుమార్ కృష్ణారెడ్డి మల్లికార్జునరావు తంబి కోటి మరియు సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తానావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు బొల్లా నరసింహారావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): బెంగళూరులో రుద్రరాజు వారి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని వారి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు తదుపరి వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో మండ్ల రమణయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి స్మారక సభను జయప్రదం చేయండి

(శుభోదయం న్యూస్) ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,: కామ్రేడ్ శేషశాస్త్రి స్వాతంత్ర సమర యోధుడు. 1938వ సంవత్సరంలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉప్పొంగిన యువజన విద్యార్థి ఉద్యమాలు శేషశాస్త్రిని కార్యోన్ముఖిన్ని చేశాయి. ఆ పోరాటాల్లో బ్రిటిష్ ప్రభుత్వం 18 నెలలు అతి దారుణ స్థితిలో ఆలీపూర్ సెంట్రల్ జైళ్ళో కామ్రేడ్ శేషశాస్త్రిని బంధించారు. 1942 లో నరసరావుపేట ప్రజా పోరాటంలో ఆరునెలలు జైలు శిక్షలో పోలీసుల హింసకి గురయ్యాడు.కామ్రేడ్ శాస్త్రి కమ్యూనిస్టు పార్టీలో చేరి, రైతు, కూలీ, యువజన, విద్యార్థి ఉద్యమాలకు ప్రాణం పోశాడు. 1948లో కమ్యూనిస్టు పార్టీ బాపట్ల ఆర్గనైజరుగా సుదీర్ఘ కార్యక్రమాలు రూపొందించాడు. కార్మికుల్నీ, కర్షకుల్నీ సంఘటితపరిచి తరతరాల నుండీ బానిసత్వంలో సతమతమయ్యే వాళ్ళకు చైతన్య స్పృహ కలిగించి, వారి హక్కులూ, బాధ్యతల పోరాటాల్లోఅగ్రగామిగా నిలిచాడు. భారత కమ్యూనిస్టు పార్టీ బాపట్ల తాలూకా కార్యదర్శిగా వుంటూ, దళితులు, గిరిజనులు, బుంగపోత కార్మికులు, పాకీపనివారు, తదితరుల అభ్యున్నతికి, వారి సామాజిక హక్కుల కోసం అహోరాత్రులూ కృషి చేశాడు. నెహ్రూ, పటేల్ ప్రభుత్వం భారత కమ్యూనిస్టు పార్టీని నిషేధించినా, కా.శాస్త్రి ఉప్పరపాలెం ప్రధాన కేంద్రంగా, ఏ ఒక్క కార్యక్రమం ఆగకుండా కార్యకలాపాలు నిర్వహించారు. దీనితో మలబార్ పోలీసులు ఒక వ్యక్తి యిచ్చిన సమాచారంతో కా.శాస్త్రిని పట్టుకుని పోలీసు క్యాంపులో చిత్రహింసలు పెట్టి, 1950 మే నెల 12వ తేదీన, పెదనందిపాడు మండలంలోని పాలపర్రు గ్రామం చింతలతోపులో చెట్టుకి కట్టేసి అమానుషంగా కాల్చి చంపారు. నెహ్రూ, పటేల్ పాలనలో నేరారోపణ, విచారణలు లేకుండానే తుపాకులతో కాల్చి, హత్య చేశారు.ప్రజా విముక్తిపోరాటంలో 31 సంవత్సరాల వయసులోనే తన జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ యువయోధుడు కామ్రేడ్ శేషశాస్త్రి. స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పుకుంటున్న 77 సంవత్సరాల పాలనలో పేదలు నిరుపేదలవుతుంటే, కొంతమంది పాలకుల మద్దతుతో అతిగా సంపద దోపిడీ చేసి పోగేసుకుంటున్నారు.ప్రజల గౌరవప్రదమైన జీవనం కోసం నిరంతరం తపించిన కామ్రేడ్ శేషశాస్త్రి 75 వ వర్ధంతి మే 12 న కా.శేషశాస్త్రి సెంటరులో (చీలు రోడ్డు సెంటరు) జరుగుతుంది. ప్రజల హక్కులకై ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకుందాం.ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ౧ కామ్రేడ్ శేషశాస్త్రి స్మారక కమిటీ, బాపట్ల

## ముస్లిం విద్యార్థులు విద్యారంగంలో రాణించాలి.. అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ

ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి, (శుభోదయం న్యూస్): ముస్లిం విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని బాపట్ల అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ తెలిపారు .గురువారం సాయంత్రం అంజుమన్ మసీదు ప్రాంగణంలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడుతూ భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల పురోగతికి బాటలు వేయాలన్నారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది జమ్రుద్ భాష మాట్లాడుతూ చదువులో పదవ తరగతి అనేది తొలిమెట్టన్నారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో విద్యారంగంలో రాణించాలన్నారు .అంజుమన్ కమిటీ ముస్లింలకు చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు .డాక్టర్ మొహమ్మద్ అజ్మతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన షేక్ జహూరా 600 మార్కులు గాను 593 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. కమిటీ ఇదే స్పూర్తితో విద్యార్థులను చేయూత అందించాలన్నారు. అనంతరం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థిని విద్యార్థులైన అమన్ అలీ ఖాన్, షేక్ షర్మిల, షేక్ ముస్కాన్ ,పటాన్ లియాకత్ ఖాన్ ,షేక్ షబీనాలను దుస్సాలువ, పూల గుచ్చాలతో సన్మానించి ఒక్కొక్కరికి రూ రెండు వేల నగదు బహుమతి తో పాటు నిఘంటువులను బహుకరించారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్దుల్ కరీం ,సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రఫీ ,ఉపాధ్యక్షులు బాజీవలి ,సభ్యులు అబ్దుల్ మజీద్, సత్తార్, ఖాసీం, షేక్ ఆదం,పెద్దలు షంషీ ఆజం, షేక్ ఆసిఫ్ ,జానీ, షేక్ సలీం, మహమ్మద్ ఖాన్, ముస్లిం సోదరులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

# ఐశ్వర్యను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



శుభోదయం న్యూస్, వరంగల్: నగరంలోని 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన శ్రీవోజు సుమతి మదన చారి ఏకైక పత్రిక ఐశ్వర్య నూతన ఫల పుష్పలాంకరణ గురువారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడుప మహేష్. పాల్గొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్. ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్. ఆర్మూర్ కుమార్. ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్. పురాణం రవి. సారంగపాణి. సారంగం ఇందిరమ్మ మహిళ కమిటీ మెంబర్ అడుప నాగలక్ష్మి మహిళా కమిటీ అధ్యక్షురాలు ఎస్కే సైజాజి. మారుపాటి ఏలేంద్ర.ఎన్టీఆర్ నగర్ యూత్ అధ్యక్షులు కస్తూరి భరత్.సోషల్ మీడియా పిట్ట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్ నగర్, కుందనపల్లి ప్రజలు అధైర్య పడవద్దు. మీకు అండగా నేనున్నాను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)ఇటీవల రామగుండం ఎన్ టి పి సి నుండి వెళ్లే బూడిద పైప్లైన్ పగిలిపోవడం వల్ల జరిగిన సమస్యపై నాకు తీవ్ర విచారం కలిగింది. ఇది మొదటిసారి కాదు. ఈ సమస్య పునరావృతమవుతోంది. ఈ ఘటనలో బాధపడిన ప్రజలందరితో నేను మానసికంగా ఉన్నాను.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నేను జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో చర్చించాను. అక్కడ రిటర్నింగ్ వాల్ నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇది భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించగలగాలి. ఇంట్లోకి నీళ్లు ప్రవేశించి నష్టపోయిన కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.ఇప్పటికే నేను ఈ విషయాన్ని కేంద్ర చైర్మన్ కి, మా ఎంపీ కి మరియు సంబంధిత మంత్రివర్గానికి తెలియజేశాను. సమస్యపై సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా అనుసంధానం చేస్తున్నాను.

## ఐటి శాఖ మంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలిశెట్టి వెంకటేష్



తెలంగాణ స్టేట్ బ్యూరో దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 24 : ఐటి పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జూబ్లీహిల్స్ లోని శ్రీధర్ బాబు నివాసంలో కలిసి, పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధిలో భాగంగా జపాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తూ, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు పాలిశెట్టి వెంకటేష్ తో పాటు, డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాశ్మీరీయులకు భద్రత కల్పించండి : హెూంమంత్రిని కోరిన ముఫ్తీ




శ్రీనగర్ : పహల్గాం ఉగ్రదాడి అనంతరం మితవాద శక్తుల బెదిరింపుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా కాశ్మీరీయులకు భద్రత కల్పించాలని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ గురువారం కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను కోరారు. పహల్గాం ఉగ్రవాద దాడి మృతులకు సంతాపం తెలిపారు. వారి కుటుంబసభ్యులకు సంఘీభావం ప్రకటించేందుకు అమిత్‌షాతో మాట్లాడినట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. " ఈ దు:ఖ సమయంలో మేము దేశం వెంట ఉన్నాం. వివిధ రాష్ట్రాల్లోని కాశ్మీరీ విద్యార్థులు, వ్యాపారులను కొన్ని శక్తులు బహిరంగంగా బెదిరిస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు హామీ ఇవ్వాల్సిందిగా హెూంమంత్రిని అభ్యర్థించాను. అటువంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి భద్రత, రక్షణ కల్పించాలని కోరాను" అని ముఫ్తీ తెలిపారు. పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సజ్జద్ లోని కూడా కాశ్మీరీ విద్యార్థుల భద్రతకు హామీ ఇవ్వాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా కాశ్మీరీ విద్యార్థులను వేధించడం, దాడులు చేయడం, బెదిరించడం మరియు వారి నివాస స్థలాలను ఖాళీ చేయమని కోరడం వంటి అనేక ఘటనలు జరిగాయి. కాశ్మీరీ విద్యార్థుల భద్రతను నిర్ధారించాలని కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. డెహ్రాడూన్‌లో పనిచేస్తున్న, చదువుతున్న కాశ్మీరీ ముస్లింలను ఒక రోజులోగా అక్కడి నుండి వెళ్లిపోవాలని, లేకుంటే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి వుంటుందని హిందూ రక్షా దళ్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే.

## బీహార్‌లో 13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ



పాట్నా : బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్‌డిఎ మిత్రపక్ష పార్టీ అయిన జెడియు అధికారంలో ఉన్న బీహార్‌పై మోడీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. తాజాగా 13,480 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో మోడీ ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. బీహార్ మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలను బలోపేతం చేసేవిధగా రూపొందించిన పలు రకాల ప్రాజెక్టులను ప్రధాని మోడీ గురువారం మధుబనిలో ప్రారంభించారు. కాగా, బీహార్ గోపాల్‌గంజ్ జిల్లా 340 కోట్ల రూపాయలతో నిర్మించే ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్‌కు మోడీ ఈరోజు శంకుస్థాపన చేశారు. అలాగే 1,170 కోట్ల విలువైన కొత్త విద్యుత్ ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. 5,030 కోట్లకు పైగా విలువైన ఇతర ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

## కలలో కూడా ఊహించని శిక్షలు విధిస్తాం

### - ఉగ్రవాదులకు మోడీ వార్నింగ్




న్యూఢిల్లీ: జమ్ముకాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఉగ్రదాడిని ఖండించారు. పహల్గామ్ ఘటనతో దేశమంతా దుఃఖంలో మునిగిపోయింది. మృతుల కుటుంబాలకు దేశమంతా అండగా ఉంటుంది. ఉగ్రవాదుల వేట కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ దారుణ దాడిలో కొందరు పిల్లలను కోల్పోయారు. కొందరు భర్తలను.. మరికొందరు తండ్రులను కోల్పోయారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెబుతాం.. కలలో కూడా ఊహించని శిక్షలు విధిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. కాగా, మంగళవారం పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పుల విధ్వంసం సృష్టించారు. ఈ దాడిలో ఇప్పటివరకు 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురికి బుల్లెట్ గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని ఖండిస్తూ.. భారత్ కు ప్రపంచ దేశాలు మద్దతు తెలిపాయి. పాకిస్తానే ఈ దాడులకు కారణమని.. మరోసారి సర్జికల్ స్ట్రైక్ తో బుద్ధి చెప్పాలని.. ఈ ఘటనపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పహల్గాం మృతులకు వైఎస్ జగన్ నివాళి



గుంటూరు: పహల్గాం ఉగ్రదాడి మృతులకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. గురువారం పలు జిల్లాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో ఆయన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ భేటీకి ముందు ఆయన మృతుల కుటుంబాలకు సంతాపం తెలపడంతో పాటు నివాళులర్పించారు. సమావేశం ప్రారంభంలో.. జమ్ము కశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాదులు జరిపిన ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. మౌనం పాటించి నివాళులర్పించి సమావేశం ప్రారంభించారు. ఈ భేటీలో వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇంతకుముందు.. పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన వైఎస్ జగన్.. ఇద్దరు ఏపీ వాసులు మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారారాయన. ఈ క్రమంలో.. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ.. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాయి కూడా.

# భారతీయ సంస్కృతికి అరుదైన గౌరవం




ప్రపంచ వ్యాప్త విస్తృతి పొందిన సనాతన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు యునెస్కో గుర్తింపు లభించింది. భారత దేశ వారసత్వ ప్రతీకగా భావించే భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రానికి అరుదైన గౌరవం సంప్రాప్తించింది. ప్రాచీన వారసత్వ సంపదలను భద్రపరిచే ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్రీయ సాంస్కృతిక సంస్థ (యునెస్కో) మెమొరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో వీటికి తాజాగా చోటు దక్కింది. ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా ఈ విషయాలను యునెస్కో సంస్థ వెల్లడించింది. భగవద్గీత, నాట్యశాస్త్ర లిఖిత ప్రతులతో పాటు వివిధ దేశాలకు చెందిన 74 వారసత్వ డాక్యుమెంటరీలను గుర్తించింది. దీంతో ఇంతవరకు మొత్తం సేకరణల సంఖ్య 570కి చేరింది. 'భారతీయ జ్ఞానసంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ మానవ దృక్పథానికి, జీవన విధానానికి పునాదులుగా భాసిల్లుతున్నాయి. మన దేశం నుంచి 14 గ్రంథాలు యునెస్కో రిజిస్టర్‌లో చోటు చేసుకోవడం విశేషం. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన గుర్తింపుగా ప్రధాని నరేంద్ర మోడీ తన సందేశంలో పేర్కొన్నారు. శతాబ్దాలుగా మానవ ఔన్నత్యానికి దోహదపడిన ఈ రెండు ఉద్గ్రంథాలను నిక్షిప్తం చేయడమంటే కాలాతీత విజ్ఞానాన్ని సైతం పుణికిపుచ్చుకునే ప్రక్రియగానే స్వీకరించాలి. భారతీయ జ్ఞానసంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోందనడానికి నిదర్శనం నేటి గుర్తింపే. భారతీయ జీవన విధానానికి పునాదులుగా భాసిల్లుతున్న ఈ రెండు గ్రంథాల సారాంశాలు సర్వజనావళికి ఆచరణీయాలేనన్న విషయాన్ని ప్రపంచమూ గుర్తించింది. ఇప్పటివరకు మన దేశంనుంచి 14 శాసనాలు. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీతా సారాన్ని, నాట్య శాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి వేల శతాబ్దాలుగా మన నాగరికత ఔన్నత్యాన్ని వివరించి, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధుజనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. ప్రతి బోధ మానవ వర్తన, వికాసానికి మెచ్చుతునక. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించవచ్చు. భారత దేశమంటేనే వివిధ భాష, సంస్కృతుల సమ్మేళనం.


రామాయణ, మహాభారత ఇతిహాసాలు, ఉపనిషత్తుల నుండి సముపార్జించిన విజ్ఞాన సంపదతో విలసిల్లేదే మన పుణ్యభూమి. భగవద్గీతను కేవలం ఒక మతగ్రంథంగా ఎవరూ చూడరు. అదొక కర్తవ్య బోధమాత్రమే. భరత నాట్యకళ అంటేనే ప్రపంచమంతా మెచ్చే శాస్త్రం. వీటిని ప్రపంచ వారసత్వ సంప్రదాయాలుగా యునెస్కో గుర్తించడమంటేనే భారతీయ విలువలకు, తత్వబోధకు, కళాకౌశల శాస్త్రానికి ఇచ్చిన సమున్నత గౌరవంగా భావించవచ్చు. భగవద్గీత లాంటి నిజజీవన సత్యాలు, తత్వాల చిత్రీకరణ, ధర్మబద్ధ జీవితం గురించి సాక్షాత్తూ ఆ శ్రీమన్నారాయణుడే ప్రవచించిన అంశాలు నిజంగా నిత్యజీవన అంశాలే. వాటి విశ్లేషణ ప్రతి ఒక్కరికీ అనుభవైక వేద్యాలే! ప్రపంచ దేశాలకు భారతీయతను పరిచయం చేసే ప్రక్రియ ఈనాడే మొదలు కాలేదు. కేవలం అర్జునుడి సందేహాలకు, సందిగ్ధానికి ఓ మేలుకొలుపుగా ఉండేవి. గీత పుట్టిన నాడే సర్వోన్నత స్థాయిలో ప్రపంచానికి తత్వశాస్త్రంగా ప్రజల్లోకి వెళ్ళిపోయింది. మానవునిలో ఉన్న భ్రమలను తొలగించే నీతినియమాల పాఠ్యాంశంగా ప్రాచుర్యం పొందింది. అందుకే భగవద్గీత ఎన్నో ప్రపంచ విశ్వవిద్యాలయాల్లో అధ్యయన శాస్త్రంగా భాసిల్లుతోంది. ఈ గుర్తింపు ఏనాడో రావాల్సి ఉంది. అయినా ఇప్పటికీ ఆలస్యం కానట్లే. మన నాగరికతను, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించిందనే కాదు, ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నందునే ఇలాంటి గుర్తింపు సబబే! అణువణువునా ఆత్మస్థైర్యం సన్నగిల్లి నరనరానా నిరాశా, నిస్పృహలు ఆవహించిన వారికి గీతా పఠనం చైతన్యం నింపుతుంది. అంతరాంతరాల్లో ఉన్న ఆసక్తులు, అనురక్తులు పొంగి పొర్లినప్పుడు నృత్యం జీవననాదమవుతుంది. గీతాసారం నిత్యజీవన సారమైతే, భరత నాట్యం భారతీయ కళల్లో ఉత్కృష్టమైంది. అంగికం, అభినయం నుంచి కళా సమ్మిళత నాట్యంగా ఎన్నో దేశాల భామలు నాట్యాభినయంలో మునిగితేలుతున్నారు. వీటి గురించి దేశవిదేశాల్లో తెలియని దేశమంటూ లేదు. సర్వకళాసారం వీటిలోనే ఉంటుందని దేశం ఏనాడో గుర్తించింది. విభిన్న సంస్కృతుల మేళవింపు కలిగిన సందర్భంలో పరిస్థితుల్లో నాట్యకళ కాని, గీతాపఠనం కాని చెక్కుచెదరకుండా ఆదరిస్తుండడం వాటి ఖ్యాతిని గురించి చెప్పుకోవడం విశేషమే. అందుకే అవి ఈనాటి విశ్వకళా రాజసాలుగా వినుతికెక్కాయి. దైనందిన జీవితానికి మార్గదర్శకంగా ధర్మాచరణ ప్రాశస్త్యమున్న అంశాలను భగవద్గీత మాత్రమే చూపుతుంది. భగవద్గీత, భరత నాట్య విశేషాలను మరింత విస్తృత స్థాయిలో భవిష్యత్‌లకు తెలియచేసేందుకు ప్రభుత్వాలు పూనుకోవాలి. వాటి వైశిష్టతలను భరతజాతికి పునరంకితం చేసే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవడం అవసరం.

# ఆంగ్లభాష అనివార్యమే!




ప్రపంచ పరస్పరం అర్థం చేసుకోవడానికి భాష ఒక బలమైన వారధి. భాష అంటే మానవాళి భావాలను ఒకరితో ఒకరు తమ ఆలోచనలను, భావాలను, సమాచారాన్ని పంచుకోవడానికి ఉపయోగించే ఒక వ్యవస్థ. భాష ద్వారానే మనుషులు తమ సంస్కృతిని, జ్ఞానాన్ని తరతరాలకు బదిలీ చేస్తారు. ఒకనాటి బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. భాష కేవలం భావ వ్యక్తీకరణకు ఒక సాధనమే కాదు ! అంతకు మించి ఒక గొప్ప సాంస్కృతిక సంపద అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ఆంగ్ల సాహిత్య శిఖరం, నాటక చక్రవర్తి విలియం షేక్స్పియర్ పుట్టిన రోజుతోపాటు మరణించిన రోజు కూడా కావడంతో ఈ రోజును ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకోవడం విశేషం. 1564 ఏప్రిల్ 23న జన్మించిన ఆయన విధి విచిత్రంగా సరిగ్గా 52 ఏళ్ల తర్వాత 1616 ఏప్రిల్ 23న కన్నుమూశారు. ఆంగ్ల సాహిత్యంలో తిరుగులేని రచయితగా షేక్స్పియర్ ఆధునిక ఆంగ్లభాషపై చెరగని ముద్రవేశారు. భాషతో ఆయన చేసిన సృజనాత్మక ప్రయోగాలు అద్భుతం. వందలాది కొత్తపదాలు, పదబంధాలను ఆంగ్ల భాషకు అందించారు. నేడు మనం విరివిగావాడే 'గాసిప్', 'ఫ్యాషన్', 'లోన్లీ' వంటి పదాలు మొదట షేక్స్పియర్ కలం నుండి జాలువారినవే. అంతేకాదు, 'బ్రేక్ ది ఐస్', 'ఫైంట్-హార్టెడ్', 'లవ్ ఈజ్ బ్లైండ్' వంటి ఎన్నో అందమైన పదబంధాలను ఆయనే పరిచయం చేశారు. ఆయన రచించిన 39 నాటకాలు, 154 సానెట్‌లు, మూడు సుదీర్ఘ కథన పద్యాలు ఆంగ్ల సాహిత్యానికి దివ్యమైన కానుకలు. నిపుణులు భావించేదాని ప్రకారం ఆయన రచనల్లోని విషాదఛాయలు ఆయన వ్యక్తిగత జీవితంలోని దురదృష్టకర సంఘటనలకు అద్దంపడతాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే షేక్స్పియర్ సుమారు 1700 కొత్త పదాలను ఆంగ్ల భాషకు బహూకరించారు. 2025 సంవత్సరానికి ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం ఇతివృత్తం 'ఇంగ్లీష్: నిజంగా ప్రపంచ భాష'. ఈ అంశం ప్రపంచ భావ వ్యక్తీకరణ, సహకారంకోసం ఆంగ్లం పోషిస్తున్న కీలక పాత్రను నొక్కి చెబుతుంది. అంతేకాకుండా, ఆంగ్లం విభిన్న సంస్కృతులను ఎలా కలుపుతుంది ? భావ వ్యక్తీకరణ అడ్డంకులను ఎలా తగ్గిస్తుంది? అనే విషయాలపై చర్చలు జరుగుతాయి. అంతర్జాతీయ దౌత్యం, సాహిత్యం, శాస్త్రవిజ్ఞానం, విద్య వంటి అనేక రంగాలలో ఆంగ్లం ప్రాముఖ్యతను ఈ రోజున గుర్తు చేసుకుంటారు. నేటి ప్రపంచంలో బహుభాషావాదం ప్రాధాన్యతను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రత్యేక స్థానాన్ని చాటి చెప్పడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. యునెస్కో 2010లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రపంచంలోని 75 కంటే ఎక్కువ దేశాలు ఆంగ్లాన్ని తమ అధికారిక భాషగా గుర్తించాయి. భాషను అన్వేషించడం ద్వారా బహుభాషావాదం సాంస్కృతిక వైవిధ్యాన్ని ఎలా పరిరక్షిస్తుందో తెలియజేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఆంగ్ల భాషా దినోత్సవం చరిత్ర, సంస్కృతి, భాషతో ముడిపడి ఉన్న విజయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్యోద్దేశం. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవ భాషగా ఆంగ్లం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ప్రపంచీకరణ యుగంలో ఆంగ్లం నేర్చుకోవడం ఒక అనివార్య అవసరంగా మారింది. వివిధ దేశాల ప్రజలు ఒకరితో ఒకరు సులభంగా సంభాషించడానికి ఇది ఒక విశ్వ వేదికగా ఉపయోగపడుతుంది. బహుళజాతి కంపెనీలు ఆంగ్లంపై పట్టు ఉన్న ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రపంచంలోని అనేక ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన కొనసాగుతోంది. సైన్స్, ఏవియేషన్, కంప్యూటర్లు, దౌత్యం, పర్యాటకం వంటి అనేక కీలక రంగాలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథాలు అధికంగా ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆంగ్లమే ప్రాథమిక ఆధారం. నేటి డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్లలో నిక్షిప్తం చేయబడిన సమాచారంలో 80 శాతానికి పైగా ఆంగ్లంలోనే ఉండటం విశేషం. దాదాపు అన్ని ముఖ్యమైన వెబ్‌సైట్‌లు ఆంగ్లంలోనే రూపొందించబడ్డాయి. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు ఆంగ్లం ఒక కీలకమైన సాధనం. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలు విజయవంతంగా కొనసాగించడానికి ఆంగ్ల భాషా పరిజ్ఞానం అవసరం. ఆంగ్లం నేర్చుకోవడం కేవలం ఉద్యోగ అవకాశాలనే కాకుండా ఇతర సంస్కృతులను అర్థం చేసుకోవడానికి, విభిన్న ప్రాంతాల ప్రజలతో నిజమైన అనుబంధం ఏర్పరచుకోవడానికి, వారి జీవనశైలిని తెలుసుకోవడానికి కూడా సహాయపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 కోట్ల మంది ప్రజలు ఈ భాషను మాట్లాడుతున్నారు. ఈ సంఖ్య 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మన భారతదేశంలో దాదాపు 14 కోట్ల మంది అంటే జనాభాలో 10 శాతం మంది ఆంగ్లం మాట్లాడేవారు ఉన్నారు. ఆంగ్లం మాట్లాడే వారిని 'ఆంగ్లోఫోన్స్' అని పిలుస్తారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో రెండవ స్థానంలో ఉన్న మాండరిన్ చైనీస్ కంటే ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య 28 శాతం అధికంగా ఉండటం గమనార్హం. సుమారు 1500 సంవత్సరాల క్రితం కేవలం మూడు తెగల ప్రజలు మాత్రమే ఈ భాషను మాట్లాడేవారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 95 కోట్ల మంది ఆంగ్లాన్ని వారి మొదటి భాషగా, మరో 60 కోట్ల మంది రెండవ భాషగా మాట్లాడుతున్నారు. ఆంగ్లం ప్రపంచంలో అత్యంత విస్తృతంగా మాట్లాడబడుతున్నందున దీనిని తరచుగా 'ప్రపంచ భాష' గా అభివర్ణిస్తారు. ఇది ఆధునిక యుగం భాష. అనేక దేశాలలో అధికారిక భాష కానప్పటికీ ప్రస్తుతం ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా బోధించే ఒక విదేశీ భాషగా ప్రాచుర్యం పొందింది. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సహా అనేక ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల అధికారిక భాషల్లో ఆంగ్లం ఒకటి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో పనిచేసే వ్యోమగాములకు రష్యన్‌తో పాటు ఇది ఒక సహ అధికారిక భాష కావడం దీని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఆంగ్లం ఇతర భాషల నుండి అనేక పదాలను స్వీకరించింది.

# మహమ్మారి వ్యాధులపై ఏకతాటిపైకి!




కోవిడ్ ఈ పేరు తలచుకుంటేనే వెన్నులోంచి వణుకు పుడుతుంది. ఐదేళ్ల క్రితం వెలుగుచూసిన ఈ ప్రాణాంతక వ్యాధి ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రాణాలను కబళించింది. కోవిడ్ మిగిల్చిన విషాదంనుంచి ఇప్పటికీ ఎన్నో కుటుంబాలు కోలుకోలేదంటే అతిశయోక్తి కాదు. అకస్మాత్తుగా వెలుగుచూసిన కరోనా వైరస్ గురించి పదిమందికీ తెలిసేలోగానే కోరలు సాచి ప్రపంచమంతటా కమ్ముకుంది. వ్యాధేమిటో, దానికి మందేమిటో తెలిసేలోగానే ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. ప్రపంచ దేశాల మధ్య సయోధ్య, సహకారాలు లేకపోతే అది ఎంతటి వినాశనానికి దారితీస్తుందో కరోనా కళ్లకు కట్టింది. ప్రజారోగ్యం సంక్షోభంలో పడినప్పుడు రాజకీయ విభేదాలను, తారతమ్యాలను పక్కనబెట్టి ప్రపంచ దేశాలన్నీ చేయి చేయి కలపకపోతే ఇలాంటి సంక్షోభాలనుంచి గట్టెక్కడం కష్టమని కరోనా నేర్పిన గుణపాఠంతో కళ్లు తెరిచిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ).. మానవాళి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సభ్యదేశాలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు నడుం బిగించింది. మూడున్నరేళ్లుగా ఆయా దేశాలతో దఫదఫాలుగా జరిపిన చర్చలు ఇటీవలే ఒక కొలిక్కి వచ్చాయి. భవిష్యత్తులోనూ కోవిడ్ వంటి వ్యాధులు ముప్పేట దాడి చేస్తే వాటిని తుదముట్టించేందుకు ఏం చేయాలన్నదానిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ రూపకల్పన చేసిన ఒప్పందం ముసాయిదాపై తాజాగా 191 దేశాలు సంతకం చేశాయి. పాండమిక్ ట్రీటీగా వ్యవహరిస్తున్న ఈ ఒప్పందం ఒక చారిత్రక పరిణామం. రాజకీయ వైషమ్యాలతో, భిన్నాభిప్రాయాలతో ఎడమొహం పెడమొహంగా వ్యవహరిస్తున్న వివిధ దేశాలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు సదరు సంస్థ చేసిన కృషి అమోఘం, అభినందనీయం. ప్రపంచ ఆరోగ్య సంస్థ 75 ఏళ్ల చరిత్రలో ఇది రెండో కీలక ఒప్పందంగా భావించవచ్చు. ఈ సంస్థ నాయకత్వంలో 2003లో కుదిరిన పొగాకు నియంత్రణ ఒప్పందం మొదటిది. కరోనా సమయంలో వ్యాధికారకాన్ని గుర్తించడంలోనూ, నివారణకు చేపట్టవలసిన వైద్య ప్రక్రియల్లోనూ ప్రపంచ దేశాల మధ్య ఐక్యత కొరవడింది.

చైనాలోని వూహాన్ ప్రయోగశాలనుంచి కరోనా వైరస్ బయటకొచ్చి విలయతాండవం చేసిందంటూ దేశాలన్నీ నెత్తీనోరూ మొత్తుకున్నా తప్పు ఒప్పుకునేందుకు చైనా ససేమిరా అన్నది. వ్యాక్సీన్ల రూపకల్పనలోనూ భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. కొన్ని దేశాలు తయారు చేసిన వ్యాక్సీన్లను మరికొన్ని దేశాలు తిరస్కరించాయి కూడా. పేద దేశాలకు వ్యాక్సీన్ల సరఫరా అందలేదన్న విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో తలెత్తకుండా ఉండే విధంగా రోగనిర్ధారణ పరీక్షలు మొదలుకుని వైద్యచికిత్సా పద్ధతులు, వ్యాక్సీన్ల వరకూ, వైరస్ సమాచారం మొదలుకుని నివారణ వరకూ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు అంగీకరిస్తూ సభ్యదేశాలన్నీ ఒప్పంద ప్రతిపై సంతకాలు చేశాయి. వ్యాధి నివారణలో వైద్య పరిజ్ఞానాన్ని పంచుకునేందుకు సైతం ఆయా దేశాలు ఒక అంగీకారానికి రావడం శుభపరిణామం. మహమ్మారి వ్యాధుల నివారణకు, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థల రూపకల్పనలోనూ, ఆరోగ్య అత్యయిక పరిస్థితుల్లో దేశాల మధ్య సమాచార, వైద్యపరిజ్ఞాన మార్పిడితోపాటు ఔషధాల సరఫరాకు ఈ ఒప్పందం మార్గం సుగమం చేస్తుంది. పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలపట్ల వివక్ష చూపకూడదన్న విషయంలోనూ సభ్యదేశాలు సమ్మతి తెలిపాయి. వాస్తవానికి చైనాలో కళ్లు తెరిచిన కరోనా వైరస్‌ను సకాలంలో గుర్తించడంలోనూ, ప్రపంచాన్ని అప్రమత్తం చేయడంలోనూ ప్రపంచ ఆరోగ్య సంస్థ విఫలమైందనే చెప్పాలి. సభ్యదేశాల రాజకీయ ప్రయోజనాలకు అడ్డుకట్టవేసి, స్వతంత్రంగా చర్యలు తీసుకోలేకపోయిందన్న ఆగ్రహంతో అగ్రరాజ్యం ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి గత జనవరిలో వైదొలగడం సదరు సంస్థకు పెను విఘాతం. ఇప్పటివరకూ ఆర్థికంగా డబ్ల్యుహెచ్ఒను ఆదుకుంటున్నది అమెరికాయే. 2023లో సంస్థ బడ్జెట్లో ఐదో వంతు నిధులను అగ్రరాజ్యమే సమకూర్చిందన్న వాస్తవం విస్మరించరాని విషయం. అమెరికా సహకారం లేకపోయినా పాండమిక్ ట్రీటీకి రూపకల్పన చేసే విషయంలో చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడం డబ్ల్యుహెచ్ఒ కార్యదక్షతకు నిదర్శనం. ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషిని అమెరికా గుర్తించి, వెన్నుదన్నుగా నిలవవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ తన సహజ సిద్ధమైన తెంపరితనాన్ని వదిలి, విశాల దృక్పథంతో డబ్ల్యుహెచ్ఒ కృషికి మద్దతు పలకాలి. ఎవియన్ ఇన్ ఫ్లుయెంజా, ఎంపాక్స్, మార్బర్గ్ వైరస్ వంటి రకరకాల వ్యాధులు, వ్యాధికారక క్రిములు వెలుగుచూస్తున్న తరుణంలో ప్రపంచ దేశాల మధ్య కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం అహ్వానించదగినది. ప్రపంచాన్ని సురక్షితంగా ఉంచేందుకు రూపొందించిన అమూల్యమైన ఒప్పందంగా ప్రశంసలు అందుకుంటున్న ఈ పాండమిక్ ట్రీటీ ముసాయిదాకు వచ్చేనెలలో జరిగే ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ ఆమోదముద్ర పడితే, అమలులోకి వచ్చినట్లే.